నేటి దినపత్రిక

# సూర్య

ఆదివారం
14 జనవరి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల










### రైతులు, ప్రజల అభ్యున్నతికే ప్రాధాన్యత - పరిశ్రమల ఏర్పాటుతో యువత ఉపాధి కల్పన
### తెదేపా ద్వారా ప్రజా సేవకు సిద్ధం - అన్ని వర్గాల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం
### బాపట్ల ఎంపిగా పోటీచేసి ప్రజలకు అండగా నిలుస్తా
### వైభవంగా విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి దగ్గుమళ్ళ ప్రసాదరావు పరిచయ కార్యక్రమం

# అన్న గారి స్ఫూర్తి.. బాబు ఆశయం నా లక్ష్యం

సూర్యప్రతినిధి, ఒంగోలు

ఎన్టీఆర్ స్ఫూర్తితో.. చంద్రబాబు ఆశయసాధనే తన లక్ష్యంగా ముందుకు వెళుతున్నారు.. రాష్ట్రాభివృద్ధిలో పసుపు జెండాకు అండగా తాను అడుగులు వేస్తున్నారు.. విజనరీ లీడర్ చంద్రబాబు బాటలో నడిచేందుకు ప్రజలకు సేవలను అందించేందుకు బాపట్ల ఎంపి అభ్యర్థిగా పోటీ చేయాలని భావిస్తూ టిడిపి అభివృద్ధిలో తన వంతుగా ముందుకొస్తున్నారు విశ్రాంత ఐఆర్ఎస్ ప్రసాదరావు.

బాపట్ల పార్లమెంటు నియోజకవర్గస్థాయిలో రైతులు, దళితుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా ఎన్టీఆర్ స్ఫూర్తి చంద్రబాబు ఆశయ సాధనకై బాపట్ల పార్లమెంటు స్థానం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేయాలని పార్టీ టికెట్ ఆశిస్తున్నట్లు విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు అన్నారు. శనివారం బాపట్ల పట్టణంలో క్రిస్టియన్ భవన్ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసిన ప్రజాపరిచయ వేదికపై ఆయన మాట్లాడారు. బాపట్ల పార్లమెంట్ పరిధిలో బాపట్ల, రేపల్లె, వేమూరు, చీరాల, పర్చూరు, అద్దంకి, సంతనూతలపాడు నియోజకవర్గాల్లో ప్రజలు గుర్తెరిగిన వ్యక్తిగా వృత్తిపరంగా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రజాసేవకు పునరంకితమవుతామని పేర్కొన్నారు. ప్రధానంగా వ్యవసాయ రంగంపై ఆధారపడిన బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గంలో రైతులు గిట్టుబాటు ధర లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ప్రధానంగా మయన్మార్, ఆస్ట్రేలియా నుంచి వ్యవసాయ ఉత్పత్తులు భారతదేశానికి దిగుమతి చేసుకోవడమే మిగతా 7లో





## టిక్కెట్ రాకుంటే..
# ప్రశాంత జీవితమే

### సీఎం జగన్ నిర్ణయాన్ని కాదనే హక్కు తనకు లేదు
### బీసీకి టిక్కెట్ కేటాయించినా స్వాగతిస్తా
### అధిష్టానంతో నాకెలాంటి విభేదాలు లేవు
### టిడిపి, జనసేనను ధూషించమంటే వ్యతిరేకించా
### తిడితే టిక్కెట్ ఇస్తామనేది అవాస్తవం
### కొందరు పార్టీలో గందరగోళాన్ని సృష్టిస్తున్నారు
### సంక్షేమాన్ని అందజేస్తున్న సీఎంకు అండగా నిలవాలి: ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒకవేళ టిక్కెట్ కాదంటే పార్టీ చీఫ్‌గా ఆయన నిర్ణయాన్ని కాదనే హక్కు తమకు లేదని బీసీ అభ్యర్థికి టిక్కెట్ కేటాయించినా స్వాగతిస్తామని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధిష్టానానికి నాకు ఎవరితో పొరపొచ్చాలు లేవని, మీడియాలో అనేక కథనాలు వచ్చినా నేను వాటిని పట్టించుకునే వాడిని కాదన్నారు. నా ఆలోచన, భావన కందుకూరు నియోజవర్గంలో నాకు అవకాశం వచ్చినప్పుడు ఏ మేరకు అభివృద్ధి చేయగలుగుతామో అంతవరకే ఉంటుందన్నారు. పొరపొచ్చాలు రావాలంటే నేను ఊహించుకోవడం, అదనంగా కోరుకోవడం, అసంతృప్తి ఉంటే వస్తాయని, నాకు అవేమి లేవని స్పష్టం చేశారు. టిడిపి, జనసేన నాయకులను ధూషిస్తేనే టిక్కెట్ అనే విషయంపై ఎమ్మెల్యే మాట్లాడుతూ మధ్యలో కొందరు వ్యక్తులు ఆ రకమైన ప్రయత్నాన్ని నా వద్దకు తెచ్చినప్పుడు నేను దానిని వ్యతిరేకించిన మాట వాస్తవమని అంగీకరించారు. అంతేకాని అది చేస్తేనే సీటు ఇస్తామనేది ఒట్టిమాటని, మధ్యలో పెద్దలకు సంబంధం లేని వారు ఆ ప్రస్తావన తెచ్చారన్నారు. తమది ఆ రకమైన కుటుంబం కాదని వ్యతిరేకించినట్టు చెప్పారు. వైకాపా టిక్కెట్ నిరాకరిస్తే ఏం చేస్తారని విలేకరులు ప్రశ్నించగా టిక్కెట్ నిరాకరిస్తే ప్రశాంతమైన జీవితం గడుపుదామని కోరుకుటున్నా అన్నారు. టిడిపిలోకి వెళ్లే ఆలోచన ఉందా ఆని అడగ్గా 2014లో ఇరుపార్టీలు మిగతా 3లో

## సీఎం ఒత్తిడితోనే చంద్రబాబుపై కేసులు



### వైసీపీకి ఓటమి భయం పట్టుకుంది
### చంద్రబాబు మద్దతుగా 70 దేశాలలో ప్రదర్శనలు
### జగన్ రెడ్డికి యావజ్జీవ శిక్ష తప్పదు
### పక్క చూపులు చూస్తున్న ఆ పార్టీ ఎమ్మెల్యేలు
### బాపట్ల తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి

3 లో...



12 లో...

## వైభవంగా తిరుమంజన సేవ

### ప్రత్యేక పూజల్లో శిద్దా రాఘవరావు దంపతులు, శిద్ధా సుధీర్‌కుమార్ దంపతులు, కుటుంబ సభ్యులు

## న్యాయవాదుల దీక్షకు మద్దతు తెలిపిన సీపీఐ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ భూమి హక్కుల యాజమాన్య చట్టం 2022 ను వెంటనే రద్దు చేయాలి అని బాపట్ల న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా పట్టణంలో పాత బస్టాండ్ సెంటర్ వద్ద రిలే నిరాహార దీక్షలు కొనసాగుతు న్నాయి. భూమి హక్కుల యాజమాన్య చట్టం 2022 అనేది పూర్తి ప్రజా వ్యతిరేక చట్టం అని,రాబోయే భోగి మంటలలో ఈ చట్టాన్ని బూడిద చేయడానికి మేము సైతం మీతో అంటూ న్యాయవాదుల దీక్ష స్థలి వద్ద సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, సిపిఐ సీనియర్ నాయకులు శ్రీధర్ మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపారు.బాపట్ల జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భీమ లీలా కృష్ణ మాట్లాడుతూ సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మద్దతు ప్రకటించటం మంచి పరిణామం అని హర్షం వ్యక్తం చేశారు. నాలుగవ రోజు రిలే నిరాహార దీక్షలో న్యాయవాదులు గోవ తోటి నవీన్, చాపల ప్రవీణ్, దాసరి కృష్ణ కిషోర్,దుండి కనకా రెడ్డి,చిరంజీవి మార్కం డేయులు తదిరులు పాల్గొన్నారు.

## నేటి దిన పత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన గంటా అంజిబాబు



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్:నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సరంగా ప్రచురించిన క్యాలెండర్ ను బాపట్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ ఇంచార్జ్ గంటా అంజిబాబు కార్యకర్తలతో, నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి దినపత్రిక సూర్య నిరంతరం వాస్తవాలను,ప్రజల సమస్యలను, అన్యాయాలను, అక్రమాలను వెలుగులోకి తీసుకొస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందిందని అన్నారు. ఇదే విధంగా భవిష్యత్తులో ప్రజల పక్షాన న్యాయం పక్షాన నేటి దినపత్రిక సూర్య నిలబడుతుందని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో బాపట్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ధోనిపూడి దేవరాజ్, ఎస్సీ సెల్ నాయకులు బాబురావు, బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు పఠాన్ రాజేష్, ఇసాక్, మహిళ విభాగం అధ్యక్షురాలు దండు రేణుక పాల్గొన్నారు.

## నందిరాజు తోట ఎస్టి కాలనీలో సంక్రాంతి సంబరాలు



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం నందిరాజు తోట యస్.టి కాలనీలో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను వైభవోపేతంగా జరిగాయి. ముందుగా వివేకానంద జాతీయ యువజన వారోత్సవంలో భాగంగా భరతమాత మరియు వివేకానంద స్వామి పటాలకు పూల మాలలు వేసి హిందూధర్మ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనుడు వివేకానంద స్వామి అని కొనియాడారు.ఆ తదనంతరం ముగ్గుల పోటీలు, పిల్లలకు పరుగు పందెం పోటీలు నిర్వహించారు. మహిళామణులు ఉత్సాహంగా పాల్గొని రంగవల్లులను అందంగా తీర్చిదిద్దారు. గెలుపొం దిన వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను ప్రదానం చేశారు.బండ్రెడ్డి రజని మరియు పేరాల శేషగిరి రావు ఈ బహుమతులను సమకూర్చారు. ఈ కార్యక్రమంలో బెజవాడ వెంకటేశ్వర్లు, శివన్నారాయణ, పోలాసం వెంకట నాగేశ్వరరావు, ఉప్పాల నాగరాజు, పెద్ద ఎత్తున కాలనీ వాసులు పాల్గొని విజయవంతం చేశారు.

# టీడీపీదే అధికారం...బాబుతోనే భవిష్యత్

- భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలు ప్రతి ఇంటికి చేరాలి
- పార్టీలో చురుగ్గా పనిచేయ్యండి... భవిష్యత్తు మనదే



రేపల్లె, మేజర్‌న్యూస్: టీడీపీదే అధికారం...బాబుతోనే భవిష్యత్ అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, పరిశీలకులు గూడపాటి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా టీడీపీ శ్రేణులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలు ప్రతి ఇంటికి చేరే విదంగా చూడాలన్నారు. భవిష్యత్తు మనదేనని నారా చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచెయ్యాలని పిలుపునిచ్చారు. అవినీతి, అరాచకం చేస్తున్న సైకో జగన్ పాలనతో ప్రజలు విరక్తి చెందారని చెప్పారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సైకోను సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. రానున్న ఎన్నికల్లో టీడీపి అధికారంలోకి రావడం తథ్యం అని ప్రతి ఒక్కరు కష్టపడి పనిచెయ్యాలని దిశానిర్దేశం చేశారు. టీడీపీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం, భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసే క్రమంలో క్లస్టర్ యూనిట్ సభ్యులు, బూత్ స్థాయి పార్టీ శ్రేణులు ఇచ్చిన టార్గెట్ లను సకాలంలో పూర్తి చేయాలన్నారు. భవిష్యత్ కు గ్యారంటీ కరపత్రాలలో కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి పథకాలను వివరించాలని తెలిపారు. పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేందుకు పార్టీ అధిష్టానం మినీ మ్యానిఫెస్టో రూపొందించిందన్నారు. ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు. తల్లికి వందనం పథకం క్రింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఏడాదికి 15,000 రూపాయలను ఖాతాల్లో జమ చేస్తారని వివరించారు. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు చెప్పారు. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత మంచినీటి సరఫరా. అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సాయం యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు 3000 రూపాయలు, బీసీలకు రక్షణ చట్టం పూర్ టు రిచ్ పథకం ద్వారా పేదలను సంపన్నులుగా మార్చే కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం జయహో బీసీ కార్యక్రమం నిర్వహించాలన్నారు. జయహో బీసీ ప్రచార రథంలో తెదేపా బీసీ సెల్ నేతలు గ్రామ గ్రామాన తిరుగుతూ ఈ నాలుగున్నర ఏళ్ల వైసిపి పాలనలో బీసీలకు జరిగిన అన్యాయాలను అక్రమాలను ప్రజలకు విస్తృతంగా వివరించాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## మార్చి 2, 3 తేదీలలో టైప్ పరీక్షలు



రేపల్లె, మేజర్‌న్యూస్:రాష్ట్రవ్యాప్తంగా మార్చి 2, 3 తేదీలలో టైప్ రైటింగ్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ఏ.పి. టైప్ రైటింగ్ అండ్ షార్ట్ హాండ్ ఇన్స్టిట్యూట్స్ అసోసియేషన్, గౌరవాధ్యక్షులు సి.వి.మోహనరావు శనివారం ఒక ప్రకటన లో తెలిపారు.ఇంగ్లీష్, తెలుగు, హిందీ భాషలలో, లోయర్, హయ్యర్ గ్రేడ్ పరీక్షలను, ఏడవ తరగతి పాస్ అయిన వారి కి ఇంగ్లీషులో జూనియర్ గ్రేడ్ పరీక్షలను రాష్ట్రవ్యాప్తంగా 35 పరీక్షా కేంద్రాలలోను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. తెలుగు షార్ట్ హ్యాండ్ లోయర్, హయ్యర్ గ్రేడ్, హై స్పీడ్ పరీక్షలను మార్చి 9వ తేదీన, ఇంగ్లీష్ షార్ట్ హాండ్ లోయర్, ఇంటర్మీడియట్, హైయ్యర్ గ్రేడ్, హై స్పీడ్ పరీక్షలను మార్చి 10వ తేదీన, రాష్ట్రవ్యాప్తంగా 6 కేంద్రాలలో నిర్వహించుచున్నామని, పరీక్షల నోటిఫికేషన్ జారీ చేసి ఉన్నారన్నారు.స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్, ఆంధ్రప్రదేశ్, మంగళగిరి వారు నిర్వహించే టైప్ రైటింగ్ పరీక్షలలో ఉత్తీర్ణులైన వారే, కంప్యూటర్ టైపింగ్ స్పీడ్ పరీక్షలలో, ఎక్కువ ప్రతిభ కనబరచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ములలో, సాఫ్ట్వేర్ కంపెనీలలో, కం ప్యూటర్ ఆపరేటర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగాలకు ఎన్నుకవుతున్నారనే విషయము తెలుసు కొవాలన్నారు. ఇంటర్మీడియట్, డిగ్రీ చదువుచున్నవారు, మరీ ముఖ్యముగా ఏపీపీఎస్సీ నిర్వహిం చనున్న గ్రూప్-2, గ్రూప్-3 డైరెక్ట్ రిక్రూట్మెంట్ పరీక్షలలో నిర్వహించనున్న కంప్యూటర్ పరీక్షలో ప్రతిభ కనబరచాలనే ఉద్దేశముతో, బీటెక్, డిగ్రీ, పీజీలు పాస్ అయిన విద్యార్థినీ విద్యార్థులు నిరుద్యోగులు కూడా సదురు టైప్ పరీక్షల కొరకు నిరీక్షిస్తున్న సమయంలో, ఎస్.బి.టి.ఇ. టి బోర్డు వారు రాష్ట్రవ్యాప్తంగా మార్చి 2, 3 తేదీలలో టైప్ రైటింగ్ పరీక్షలను నిర్వహిస్తున్నాయారని తెలిపారు.సదరు పరీక్షలకు హాజరు కాదలచిన వారు, పూర్తి వివరములు కొరకు, వెంటనే స్థానికంగా ఉన్న ప్రభుత్వ గుర్తిం పు కలిగిన టైప్ ఇన్స్టిట్యూట్స్ ను సంప్రదించి, సకాలంలో పరీక్ష ఫీజులు చెల్లించి, పరీక్షలలో పాస్ అయ్యి, త్వరగా ఉద్యోగములు పొందాలని సూచించారు.

## బీసీలను మోసం చేస్తుంది జగన్ రెడ్డి



రేపల్లె, మేజర్‌న్యూస్: బీసీలను మోసం చేస్తుంది జగన్ రెడ్డి అని ప్రత్యేక కార్పొరేషన్ల పేరుతో బీసీలను దగా చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కారదర్శి పంతాని మురళీధర్ రావు ఆరోపించారు. జయహో బీసీ జయహో బీసీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు స్థానిక శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం నగరం మండల బీసీ సదస్సు రేపల్లె టీడీపీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి నగరం మండల మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా పంతాని మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం లో ప్రారంభించిన 13 బీసి భవనాలు,1187 కమ్యూనిటీ హాళ్ళ నిర్మానాలను ఈ ప్రభుత్వం నిలిపి వేసిందని, సామాజిక న్యాయం గొంతు కోసి అనేక రాజ్యాంగ పదవుల్లో బీసిలను దూరం చేసి ఒకే సామాజిక వర్గానికి చెందిన వారికిచ్చారని అన్నారు.రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కొక్కిలిగడ్డ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో 34 % వున్న రిజర్వేషన్లను 24% కి తగ్గించడం వల్ల 16,800 రాజ్యాంగ పదవులకు బీసీ లు దూరమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జి.వి.నాగేశ్వరరావు,జిల్లా రైతు కమిటీ అధికార ప్రతినిధి పి.వి.చింతారావు,నాయీబ్రాహ్మణ,రజక సాధికార జిల్లా కన్వీనర్లు తంగెళ్లమూడి సాయిబాబు, మేత్రా నాగేంద్ర బాబు,క్లస్టర్ ఇన్చార్జ్ లుక్కా గుడారెంకయ్య, మాజీ సర్పంచ్ లు విసారపు చలమయ్య, ఉప్పాల చెన్నకేశవ రావు, ఉయ్యూరు బీమేష్ కుమార్,ఆరేపల్లి శ్రీనివాస రావు,మండలం లో వున్న బీసీ సోదరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## గ్రేస్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ పార్టీలో చేరిక



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్ : వేమూరు నియోజకవర్గానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గ్రేస్ ఫౌండేషన్ చైర్మన్ ఖైతేపల్లి షాలెంరాజు శనివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఏఐసీసీ సభ్యులు జెడి శీలం జిల్లా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంటా అంజిబాబు,నియోజకవర్గ పార్టీ ఇన్ చార్జ్ తాడికొండ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకుడు యార్లగడ్డ గోపి ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజకవర్గంలోని పల్లెకోన గ్రామానికి చెందిన షాలెం రాజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున తో సన్నిహితంగా మెలిగేవారు.గత కొంతకాలం నుంచి మేరుగ నాగార్జున కు దూరంగా ఉంటూ గ్రేస్ ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గ గ్రామాల్లో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అదే రీతిలో వేమూరు నియోజకవర్గం నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం కూడా ఆశించారు.నియోజకవర్గంలోని మాదిగ సామాజిక వర్గానికి చెందిన షాలెం రాజు గత నాలుగైదు ఏళ్లగా నియోజ కవర్గంలో విస్తృత పర్యటనలు చేస్తూ పలు మెడికల్ క్యాం పులు,వైద్య శిబిరాలు,కంటి వైద్య శిబిరాలు,వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తూ ఆ కార్యక్రమాల ద్వారా ప్రజలకు దగ్గరయ్యారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో,పార్టీ అభ్యర్థిత్వం కోసం తీవ్ర ప్రయత్నాలు చేశారు.అధిష్టాన వర్గం పార్టీ టికెట్ మరొకరికి కేటాయించడంతో మనస్థాపానికి గురైనట్లు తెలిసింది,తను నియోజకవర్గ నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగానైనా పోటీ చేస్తానని ప్రకటించిన షాలెంరాజు కాంగ్రెస్ పార్టీలోకి షర్మిల రాక తో కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు విలేకరులకు తెలియజేశారు. ఇకనుంచి వేమూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పూర్తి స్థాయిలో పని చేస్తానని షాలెం రాజు తెలియజేశారు.

## అనాధ ఆశ్రమంలో పుట్టినరోజు వేడుకలు



రేపల్లె మేజర్ న్యూస్: రేపల్లె మండలం పేటేరు గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి కుమారుడు గ్రామ వైఎస్ఆర్సీపీ ఇంఛార్జి కనపర్తి రవికిరణ్ కుమారుడు కనపర్తి రిషి కుమార్ జన్మదినోత్సవం పురస్కరించుకుని శనివారం పట్టణంలోని 5 వ వార్డ్ లో గల అనాధ ఆశ్రమంలో అందరికీ భోజనం అందిచి దుస్తులు పంపిణీ చేశారు.

## పేద రైతులు పట్ల దేవాదాయ శాఖ ఉదాసీనత వైఖరి విడనాడాలి

**- తాతా సాయిబాబు**



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: పేద రైతుల పట్ల దేవాదాయశాఖ అధికారులు ఉదాసీన వైఖరి విడనాడాలని జనతా దళ్ రాష్ట్ర అధ్య క్షులు తాతా సాయిబాబు అన్నారు.శనివారం ఆయన విలే కరులతో మాట్లాడుతూ సర్వే నెంబర్ 271 ఏ రైతులు కొనుగోలు చేసిన భూమిని ఇందుకు సంబంధించిన జీవోను అడ్డు పెట్టి ఆ భూమి ధార్మిక భూమిగా రైతులకు చెల్లదని ఇటీవల ప్రభుత్వ ప్రకటనలో స్పష్టంగా వివరించారని అయితే దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సంబంధిత దేవాదాయ శాఖ కమిషనర్ కార్య నిర్వహణ అధికారి ఎం సాంబ శివరావు లు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపిం చారు.కొన్ని వేల సంవత్సరాల క్రితం దేవాలయాలు వరకే బ్రాహ్మణులకు ఇచ్చిన భూమి సర్వహక్కులు ప్రసాదించారని ఆ హక్కులపై పేద రైతులు కొనుక్కుని ఉన్నందున 2016లో ఆ భూమి దేవుడి భూమిగా చిత్రీకరించేందుకు దేవాదాయ శాఖ అధికారులు కుట్రలు పన్నుతున్నారని ఆయన ఆరోపించారు.పేద రైతు కుటుంబాలను కూల్చివేయడానికి రాష్ట్ర మంత్రి దేవాదాయ శాఖ కమిషనర్,ఈవో లు పేద రైతులపై కక్ష తీర్చుకోవడానికి ప్రయత్నిస్తు న్నారని అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

# మాలలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి



టిక్కెట్ల కేటాయింపులో మాల, మాదిగలకు సమ న్యాయం చేయాలి
మీడియాతో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య

ఒంగోలు, మేజర్‌న్యూస్: వచ్చే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు రాజకీయ పార్టీలు మాలలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని, లేకుంటే మాలల సత్తా ఏంటో చూపిస్తామని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య హెచ్చరించారు. శనివారం ఒంగోలులోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బిల్లా చెన్నయ్య పలు విషయాలు మాట్లాడారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు నిర్ణయించేది మాలల ఓటింగ్ మాత్రమేనని అన్నారు. అలాంటి మాలల పట్ల ప్రభుత్వాలు కాని, రాజకీయ పార్టీల నిర్లక్ష్యం వైఖరి ప్రదర్శిస్తున్నాయని దుయ్యబట్టారు. ఎన్నికల సమయంలో ఓట్లు కోసం మాయ మాటలు చేసి అధికారంలోకి రాగానే పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో మాలల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. ఎన్నికల బరిలో నిలిచే రాజకీయ పార్టీలు మాలలకు తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. పోలీస్ రెవిన్యూ వ్యవస్థలో మాలలకు ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యా సంస్థల్లో ఏర్పాటు చేసిన అమ్మ ఒడి పథకాన్ని ఎస్సీ ఎస్టీ కుటుంబాలలో ఎంతమంది ఉంటే అంతమందికి ఇవ్వాలని ఎస్సీ ఎస్టీ విదేశీ విద్యకు ప్రభుత్వం పెట్టిన పరీక్షలలో అర్హత పొందిన వారికి ఆ పథకం కింద పంపాలని పథకానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలి, ఇటీవల ప్రభుత్వం రీ సర్వే చేసిన గ్రామాలలో మిగులు భూములను ఎస్సీ ఎస్టీలకు డీకే పట్టాల ద్వారా పేదలకు మంజూరుచేయాలని, అంతేకాకుండా ఒంగోలు నగరంలో అంబేద్కర్ ఆడిటోరియం నిర్మాణానికి కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో 7 కోట్ల రూపాయలు నిధులు ఇవ్వగా వాటిని నిర్మాణం కొరకు కాకుండా టీడీపీ ప్రభుత్వం పక్క దారి పట్టించినదని ఈ ప్రభుత్వం వచ్చాక కూడా ఈ విషయం గురించి పట్టించు కోలేదన్నారు. ఇప్పటికైనా ఒంగోలు నగరంలో అంబేద్కర్ ఆడిటోరియం నిర్మాణం కొరకు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మక్కెన థామస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల వెంకటరావు, రాష్ట్ర కార్యదర్శి లింగంగుంట కార్తీక్, పాలేటి బాబురావు, మాలమహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అలరించిన రంగభూమి కళాకారుల నాటకోత్సవాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ఒంగోలు వారి ఆధ్వర్యంలో ప్రతినెల రెండవ శనివారం జరుగు సాంస్కృతి కళా ప్రదర్శనలో 79వ నెల జనవరి నెల కార్యక్రమాలు శనివారం రెండవ శనివారం సాయంత్రం 4 గంటల నుండి ఎన్టీఆర్ కళాక్షేత్రం ఒంగోలు నందు ఘనంగా జరిగాయి. ముందుగా నటరాజ చిత్రపటానికి పూలు వేసి తరవాత జరిగిన సభకు సభాధ్యక్షులుగా అంగలకుర్తి ప్రసాద్ వ్యవహరించగా ఆనవాయితీగా చేస్తు న్నటువంటి కార్యక్రమం ఈ నెలలో మరణించి నటువంటి రంగస్థల, సినీ ప్రముఖులను స్మరించుకునేటువంటి కార్యక్రమం కీర్తిశేషులు అయిన గుండవరపు సుబ్బారావు గేయ రచయిత, సినీ నటులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వీరి గురించి సుదనగుంట వెంకటేశ్వర్లు నాటక రచయిత, నటులు దర్శకులు బి. హనుమారెడ్డి సాహితీవేత్త వర్ధంతి వీరి గురించి ప్రముఖ సాహితీవేత్త జాలాది మోహన్, చీమకుర్తి నాగేశ్వరరావు హరిచంద్ర ఫేం వర్ధంతి మార్తాటి కోటేశ్వరరావు, రంగస్థల నటులు వీరి గురించి మిడసల మల్లికార్జునరావు, అధ్యక్షులు, నాగినేని నరసింహరావు మెమోరియల్ ఆర్ట్స్ ఒంగోలు, అక్కినేని నాగేశ్వరరావు సినీ నటులు, స్టూడియో అధినేత వర్ధంతి వీరి గురించి ఆంజనేయులు కొలచనకోట గాయకులు అలాగే ప్రముఖ రంగస్థల నటి గూడూరి సావిత్రి వర్ధంతి వీరి గురించి శ్రీ వీరాంజనేయ నాట్యమండలి అధ్యక్షులు మాకా ఆంజనేయులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ధేనువ కొండ సుబ్బయ్య కార్యవర్గ సభ్యులు దిగ్విజయ్, యం. వి.వి.పి బాబురావు, ప్రముఖ గాయని యశోద, పాటల రచయిత్రి శ్రీమతి ఇంద్ర జ్యోతి, సంతవేలూరి కోటేశ్వర రావు, కనమల రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షునిగా మై కేబుల్ శేషు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు ఎంపీఏ భవనంలో ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యుల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ప్రస్తుత అధ్యక్షురాలు కే. మల్లేశ్వరి పదవీకాలం రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆమెను సభ్యులందరూ ఘనంగా సన్మానించారు. అనంతరం 2024 సంవత్సరానికి నూతన అధ్యక్షులుగా పి శేష్ కుమార్‌ని అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తధ అనంతరం రాష్ట్ర కన్వీనర్ మేకపాటి మాల్యాద్రి నూతన అధ్యక్షులచే పదవీ ప్రమాణం స్వీకారం చేయించినారు. సభ్యులందరూ నూతన అధ్యక్షునికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ మేకపాటి మాల్యాద్రి, బొడ్డు శ్రీనివాసరావు, కళాంజలి సుబ్బారావు ఎస్ ప్రతాప్, గోరంట్ల వెంకటరావు, ఎస్.కె ఉమెన్ భాష, జె ఏడుకొండలు ప్రకాశం వాణి కొండలరావు కే జమదగ్ని భారత్ టుడే హరి, ఎం రామకృష్ణ, వేమూరి హరిబాబు, మన తెలుగు తల్లి ఆంజనేయులు, గద్దల శివాజీ, మక్కెన గోపి, కోరుకొండ సుబ్బారావు, ఏ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా ఎస్టీ సెల్ ఛైర్మన్‌గా దేవకొండ రాంబాబు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా ఎస్టీ సెల్ ఛైర్మన్‌గా పశ్చిమ ప్రాంతానికి చెందిన ప్రముఖ విద్యా సంస్థల అధినేత, విజయశ్రీ ఒకేషనల్ కాలేజీ, జేఎస్ కాలేజీ నర్సింగ్ డైరెక్టర్ దేవకొండ రాంబాబు నియమితుల య్యారు. ఈ మేరకు పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర ఛైర్ పర్సన్ పాచిపెంట శాంత కుమారి చేతుల మీదుగా శనివారం విజయ వాడలో నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా దేవకొండ రాంబాబు మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా నని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. పశ్చిమ ప్రాంతానికి చెందిన నేను ఎస్టీల సమస్యలు తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ ఆదర్శంలో పోరాడి వారి సమస్యలు పరిష్కరిస్తానన్నారు. 2024 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచే విధంగా పోరాడతానని అన్నారు. నాకు ఈ పదవి రావడానికి సహకరించిన ఏపీ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, ప్రకాశం జిల్లా డిసిసి అధ్యక్షులు ఈదా సుధాకర్ రెడ్డి, నాయకులు మిట్టా సంజీవ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పార్టీలోని వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బాలినేని దంపతులను కలిసిన మీనాకుమారి



ఒంగోలు, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాస రెడ్డి దంపతలను ఉడా ఛైర్మన్ మీనా కుమారి హైదరాబాద్‌లో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్ఛం అందజేసి భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. ఆనందంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాలినేని ప్రజలందరికి పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు.

# సీఎం ఒత్తిడితోనే చంద్రబాబుపై కేసులు

వైసీపీకి ఓటమి భయం పట్టుకుంది

చంద్రబాబు మద్దతుగా 70 దేశాలలో ప్రదర్శనలు

జగన్ రెడ్డికి యావజ్జీవ శిక్ష తప్పదు

పక్క చూపులు చూస్తున్న ఆ పార్టీ ఎమ్మెల్యేలు

బాపట్ల తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, మేజర్‌న్యూస్: అధికార వైసిపికి ఓటమి భయం పట్టుకుందని, సీఎం జగన్మోహన్ రెడ్డి సిఐడిని తన గుప్పిట్లో పెట్టుకుని చంద్రబాబుని రాజకీయంగా ఎదుర్కొలేక అక్రమంగా కేసులు నమోదు చేయించారని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆరోపించారు. తెలుగుదేశం పార్టీకి,అధినేత చంద్రబాబు కు ప్రజల నుంచి విశేష స్పందనకు ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అక్రమాలకు పాల్పడుతుందన్నారు. జగన్ అరాచకం పాలన, దాడులు, దౌర్జన్యాలపై ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు జగన్మోహన్ రెడ్డి తీరును, పెత్తందారి పోకడలను వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలే బహిరంగంగా ఎండగడుతున్నారన్నారు. తన పార్టీ ఎమ్మెల్యేల, ఎంపీల అసమ్మతిని కప్పిపుచ్చుకునేందుకు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు. జగన్ ఒత్తిడితో సీఐడి నమోదు చేసిన కేసుల్లో చంద్రబాబు వ్యక్తిగతంగా ఆర్థిక ప్రయోజనం పొందినట్టు సీఐడీ ఎలాంటి ఆధారాలను కోర్టుకు చూపలేకపోయిందని హైకోర్టు వ్యాఖ్యానించి బెయిల్ మంజూరు చేసిందని గుర్తు చేశారు. జగన్ తీరుతో ఒక్కొక్క ఎమ్మెల్యే, ఎంపీలు పక్క చూపులు చూస్తున్నారని ఎద్దేవా చేశారు.

**ఆర్థిక నేరస్తుడు జగన్‌రెడ్డి...**

తీవ్ర నేరారోపణలకు సంబంధించి జగన్‌రెడ్డిపై 38 కేసులు నమోదైవున్నాయన్నారు. రూ.43 వేల కోట్ల దోపిడీపై సీబీఐ, ఈడీ ఛార్జిషీట్లు కూడా వేసిందని, సదరు కేసులకు సంబంధించి 3,500 వాయిదాలు తీసుకున్నారని పేర్కొన్నారు. ఇది దేశంలో రికార్డ్ అని, తాను నేరం చేయకపోతే, శిక్ష పడుతుందనే భయం లేకపోతే కోర్టు విచారణలకు హాజరై తుది తీర్పు పొందవచ్చు కదా అని ప్రశ్నించారు. శిక్ష పడుతుందనే భయంతోనే కోర్టు విచారణలకు గైర్హాజరతున్నారని దుయ్యబట్టారు. 12 ఏళ్ల నుంచి 3,500 వాయిదాలు తీసుకున్నారనేది జగమెరిగిన సత్యం అన్నారు. చంద్రబాబు, ఇతర టీడీపీ నేతలపై పెట్టిన కేసుల్లో సీఐడీ చార్జ్ షీటు వేయలేకపోయిందెందుకు? ఆధారాలు లేవు కాబట్టి అవి జగన్ ఒత్తిడితో పెట్టిన అక్రమ కేసులు కాబట్టి ఛార్జ్‌షీట్ వేయలేకపోయారని పేర్కొన్నారు. జగన్‌పై మోపబడిన కేసుల్లో ఒక ఏడాదిలోనే సీబీఐ, ఈడీ చార్జ్ షీట్లు వేశాయని, 16 నెలలు జగన్ జైల్లో ఉన్నారని, ఆయన కుటుంబ ఆస్తులు జప్తు చేయబడ్డయని గుర్తు చేశారు. 2004లో రూ.1.73 కోట్లు మాత్రమే ఆస్తి కలిగి వున్న జగన్ రెడ్డి 19 ఏళ్లలో రూ. 4 లక్షల కోట్లకు ఎలా అమాంతం పెరిగాయన్నారు. ఈ రేంజ్‌లో పెరిగిన మరో ముఖ్యమంత్రి దేశంలో ఎవరూ లేరని ఒక్క జగన్మోహన్‌రెడ్డికే సాధ్యమైందన్నారు. అందరూ సీఎంలకన్నా జగన్ రెడ్డి గొప్పవాడా? కాదు రాష్ట్రాన్ని నిలువు దోపిడీ చేసి 4 లక్షల కోట్లు కొల్లగొట్టారన్నారు. 16 లిస్టెడ్ కంపెనీలు, మరో 50 సూట్ కేస్ కంపెనీలు, వేలాది ఎకరాలు, 5 నగరాల్లో అదిరిపోయే ప్యాలెస్లు, ఆయనకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ప్రజల సంపదను కొల్లగొట్టిన జగన్మోహన్ రెడ్డికి యావ యావజీవ శిక్ష తప్పదన్నారు.జగన్ ను 16 నెలలు జైల్లో పెడితే ఆయన అవినీతిపై దేశంలో, ప్రపంచంలో చర్చ జరిగిందని ప్రజలందరూ ఆయనకు మద్దతుగా రోడ్ల మీదకు రాలేదని గుర్తు చేశారు.చంద్రబాబును 53 రోజులు అక్రమంగా జైల్లో పెడితే ఆయన చేసిన అభివృద్ధిపై దేశ వ్యాప్తంగా చర్చ జరిగిందని ప్రపంచ వ్యాప్తంగా 70 దేశాలలో సంఘీభావ ప్రదర్శనలు జరిగాయన్నారు. జగన్మోహన్‌రెడ్డి అవినీతి, అక్రమాలను పలు సందర్భాల్లో న్యాయమూర్తులు కోర్టులు తప్పుబట్టాయన్నారు. 'మీరు 43 వేల కోట్లు ఎలా సంపాదించారని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ అల్తాఫ్ ఆలం ప్రశ్నించారని గుర్తు చేశారు. నా సర్వీస్‌లో ఇటువంటి కుంభకోణం చూడలేదు, ఇన్ని కోణాలున్న కేసు చూడలేదని సీబీఐ మాజీ డైరెక్టర్ వ్యాఖ్యానించారని పేర్కొన్నారు.

## టిక్కెట్ రాకుంటే.. ప్రశాంత జీవితమే

మొదటి పేజీ తరువాయి పిలిచాయి. పోలేదంటే అర్థం చేసుకోవాలనే సిద్ధాంతం ఉందని, తాను కొన్ని విలువలను పాటిస్తున్నానని వివరించారు. పార్టీ అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా దానిని నెగిటివ్‌గా ఆలోచించనని తెలిపారు. ఇవన్నీ ఎవరికి వారి అభద్రతతో కల్పించుకుంటున్న కల్పిత కథలు, ఎందుకు ఖండించడం లేదనేది అది నా బాధ్యత కాదన్నారు. టిడిపిలోకి వెళుతున్నారంటే దానిని ఖండించాల్సింది టిడిపి అధిష్ఠానం అన్నారు. పార్టీలో కన్ఫ్యూజన్ చేసేందుకు ఈ ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. అంతకముందు ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలతో ఆంధ్రప్రదేశ్ అందరికీ ఆదర్శంగా నిలిచిందన్నారు. సుమారు రూ.2.30 లక్షల కోట్ల మేర సంక్షేమం ద్వారా అందజేస్తున్నారని తెలిపారు.

రాష్ట్రంలోని పేదవారికి, ఆర్థికంగా బలమైన వారికి మధ్య జరుగుతున్న యుద్ధంలో పేదలకు అండగా ఉంటున్న జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని ఆయన తెలియజేశారు.

## ఈ నెల 15 న ముగ్గుల పోటీలు



రేపల్లె, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పట్టణ ఆదర్శ వేదిక 14వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 15వ తేదీన పెద్ద కూరగాయల మార్కెట్ వెనుక పోలీస్ లైన్ వద్ద ముగ్గులు పోటీలు నిర్వహిస్తున్నట్లు పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్ బాబు తెలిపారు. గత 14 సంవత్సరాల నుంచి ఆనవాయితీగా మహిళలలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నామని వీరితోపాటు పిల్లలకు కూడా ఆటల పోటీలు డాన్స్ పోటీలు కూడా నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు పోటీలకు వచ్చేవారు ఎవరి ముగ్గు సామగ్రిని వారే తెచ్చుకోవాలని ప్రతి ఒక్కరు మాస్కు ధరించి రావాలని సూచించారు పూర్తి వివరాలు 9347159811 నెంబర్ ను సంప్రదించాలని ఆయన కోరారు.

## సతీష్ ఫుడ్ పార్కులో సంక్రాంతి సంబరాలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం దమ్మన్న వారిపాలెం గ్రామ పంచాయతీలోని సతీష్ ఫుడ్ పార్కులో సంక్రాంతి సంబరాలు శనివారం ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ముం దుగా భోగి మంటలను సాంప్రదా యబద్ధంగా నిర్వహించారు. మహిళలకు లెమన్ స్పూన్ ,ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ బహుమతులు అందజేశారు. అనంతరం పలు సాం స్కృతిక కార్యక్రమా లు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఛాయిస్ లిమి టెడ్ చైర్మన్ జోష్ థామస్, డైరెక్టర్ థామస్ జోస్ పాల్గొన్నారు.

## నాదెండ్లను కలిసిన జనసేన నాయకులు



మార్కాపురం, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను మంగళగిరిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మార్కాపురం జనసేన నాయకులు కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కలిసిన వారిలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్ మరియు నాయకులు పేరూరి రమేష్, షేక్ కాశింవలి (సోను), బి.కొండల్ ప్రజాపతి, షేక్ కాశిం, షేక్ హుస్సేన్, బూదాల కాశిరావు, ఆర్.సునీల్, వై.శివ తదితరులు ఉన్నారు.

## మోటార్లకు మీటర్లు-రైతుల మెడకు ఉరితాళ్లు

వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి ఉచిత విద్యుత్ పథకాన్ని తీసుకోని వస్తే,ఆ వ్యవసాయ ఉచిత విద్యుత్ పథకాన్ని నీరుగార్చేందుకు జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం వ్యవసాయ మోటర్లకు మీటర్లు ఏర్పాటు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు యార్లగడ్డ గోపి విమర్శించారు.బాపట్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించే ప్రక్రియ జిల్లాలో చాప కింద నీరులా సాగుతుంది అని,జిల్లాలో మోటార్ కరెంట్ వాడుకునే రైతులు డి బి టీ స్కీమ్ కు ఇంకా పేపర్స్ ఇవ్వని రైతులు త్వరగా పేపర్స్ ఇవ్వాలని ప్రభుత్వం ఒత్తిడి చేస్తుందన్నారు వచ్చే నెలలో జిల్లా వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం చేపటం చాలా దుర్మార్గమైన చర్య అని,రానున్న రోజుల్లో వ్యవసాయానికి ఇచ్చే ఉచిత విద్యుత్ పథకాన్ని ఎత్తేసేందుకే ప్రభుత్వం కుట్రచెస్తుంద ని,ఈ విధానాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలియజేశారు,ప్రభుత్వం వ్యవసాయ మోటార్లకు మీటర్ల బిగించే ప్రక్రియను తక్షణం ఉపసంహరించుకోవాలని యార్లగడ్డ గోపి డిమాండ్ చేశారు.

# నేడే ప్రారంభం రాహుల్ గాంధీ భారత జోడో న్యాయ యాత్ర



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టనున్న భారత్ జోడో న్యాయ యాత్ర ప్రారంభ వేదికను మారుస్తున్నట్లు బాపట్ల కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ గంట అంజిబాబు తెలిపారు. ముందుగా నిర్ణయించినట్లు మణిపూర్ రాజధాని ఇంఫాల్ నుంచి కాకుండా తౌబాల్ జిల్లాలోని ఓ ప్రైవేటు స్థలం నుంచి యాత్ర ప్రారంభం కానుంది. ఇంఫాల్లోని హప్టా కాంగ్ బుంగ్ నుంచి యాత్ర చేసేందుకు ప్రభుత్వం అనుమతి నిరాకరించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు బాపట్ల కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ గంటా అంజిబాబు తెలిపారు. భారత్ జోడో న్యాయ యాత్ర ఈ నెల 14న మణిపుర్లో మొదలై మార్చి 30న ముంబయిలో ముగుస్తుంది అని తెలియజేశారు. నేడు రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జూడో న్యాయ యాత్ర కి సంఘీభావంగా బాపట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేస్తుందని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం విధానం మతాల మధ్య, కులాల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఉందన్నారు భారతదేశంలో ఎవరు నిర్మించలేని రామాలయాలను దేవాలయాలను బిజెపియే నిర్మించిందని గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారని ఆఖరికి దేవు సైతం రోడ్డు మీదకి తీసుకొస్తున్న వైఖరిని చూసి సిగ్గుపడుతున్నామని ఇలాంటి చర్యలు మతవిద్వేషాలకు కారణం అవుతాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాలు బిజెపికి వంతు పాడటం సిగ్గుచేటని అన్నారు. గత పది సంవత్సరాల నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పాలిస్తున్న ప్రభుత్వాలు కనీస ప్రాంత సమస్యలను కూడా పరిష్కరించలేని అసమర్థత పాలన అందిస్తున్నాయని అన్నారు. రాష్ట్రానికి సంక్రాంతి సెలవులకు ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారని జగన్మోహన్ రెడ్డి గొప్పగా చెప్పుకోవటం అవివేకమని ఈ ప్రాంత ప్రజలే ఉపాధి కోసం, విద్య కోసం పక్క రాష్ట్రాలకు వెళ్లి సెలవలకి వస్తున్నారని అలాంటి పాలన అందిస్తున్నందుకు జగన్ మోహన్ రెడ్డి ని చూసి దేశ నాయకులు నవ్వుకుంటున్నారని మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని నిరుద్యోగ సమస్యను తీరుస్తుందని అన్ని సంక్షేమ పథకాలు పేద వాడి కోసం అమలు చేస్తుందని పేదరిక నిర్మూలనకై ప్రత్యేక పథకాలు తెస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దోనేపూడి దేవరాజ్, వేమూరు నియోజకవర్గ పట్టణ అధ్యక్షుడు, ఎస్సీ సెల్ లీడర్ బాబురావు, మైనార్టీ సెల్ లీడర్ పఠాన్ రాజేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు దండు రేణుక, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

## కోన చారిటబుల్ ట్రస్ట్ సంక్రాంతి సంబరాలు





బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం కోన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా భక్తి గీతాలాపన కార్యక్రమం స్థానిక శ్రీ మృత్యుంధరవల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావనారాయణ స్వామి గుడి ఆవరణలో ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ భక్త బృందం తిరుమల తిరుపతి దేవస్థానం అహోబిలం కంచి కామకోటి పీఠం ఆస్థాన విధ్వంసులు భక్తి గీతాలు ఆలపించి భక్తులను రంజంప చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోన రఘుపతి పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పెద్దారవీడు మండలంలోని దేవరాజు గట్టు కాశీనాయన ఆశ్రమం నందు మైల నాగిరెడ్డి ఆర్థిక సహకారంతో అందించిన దుప్పట్లు, దుస్తులను కాశినాయన ఆశ్రమం కమిటీ సభ్యులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్, కాశినాయన కమిటీ గౌరవాధ్యక్షురాలు డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డితో పాటు కమిటీ సభ్యులు హాజరై ఆశ్రమంలో పనిచేసే సేవకులకు మరియు సాధువులకు, మహిళకు దుప్పట్లు దుస్తులను పంపిణీ చేశారు. ఆశ్రమానికి ఎన్నో విధాల సహకరిస్తున్న మైల నాగిరెడ్డి నేడు సంక్రాంతి పండుగ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేయాలని సంకల్పంతో వారి ఆర్థిక సహకారంతో వస్త్రాలను పంపిణీ చేశామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాశినాయన ఆశ్రమం కమిటీ అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి, కార్యదర్శి కుందూరు బాల్రెడ్డి, కమిటీ సభ్యులు రావి చెంచిరెడ్డి, వెన్న వెంకటరెడ్డి కుందుర్ రమణారెడ్డి, గోగిరెడ్డి నారాయణరెడ్డి, తిరుమల్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, పాల్గొన్నారు.

## తెలుగింటి సంస్కృతికి నిదర్శనరంగవల్లులు



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: తెలుగు వారి సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని జనసేన పార్టీ పొన్నూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పార్వతీ నాయుడు పేర్కొన్నారు.వేమూరు నియోజకవర్గ కుచ్చెళ్ళపాడు గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆకాంక్షను సాంప్రదాయాలను కాపాడే విధంగా జనసేన పార్టీ పనిచేస్తుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సుపరిపాలన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నరాని అందుకు ప్రజలు మద్దతు ఇవ్వాలనిగుర్తు చేశారు.నియోజకవర్గ సమన్వయకర్త ఊసా రాజేష్ మాట్లాడుతూ కుచ్చెళ్ళపాడు గ్రామంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించిన పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో చావలి, మున్నంగి వారి పాలెం సర్పంచులు విష్ణుమొలకల శ్రీనివాసరావు,అమ్మిశెట్టి శ్రీరామ్ మూర్తి,కొల్లూరు మండల పార్టీ అధ్యక్షులు బొందలపాటి చలమయ్య,మహిళ విభాగం నాయకురాలు బొల్లిముంత విజయలక్ష్మి,పోకల శ్రీనివాసరావు,వెలివెల ధర్మేంద్ర,సోమరౌతు వినోద్,ఆకాశం రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ విగ్రహా సాధనలో డా! రాజా సుందరంబాబు సేవలను ప్రభుత్వం గుర్తించాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ స్వరాజ్ మైదానంలో ప్రతిష్ఠాత్మకంగా ఈనెల 19న ప్రారంభించబోతున్న ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ,సాధనకై డాక్టర్ గోళ్ళమూడి రాజ సుందర బాబు చేసిన నిరంతర పోరాటాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి,సత్కరించాలని పలు దళిత సంఘాలు గిరిజన,ప్రజా,ఉద్యోగ, అంబేద్కర్ యువజన సంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. మండలం కేంద్రమైన భట్టిప్రోలు లో శనివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో,ఏ పీ బహుజన ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ జడా రవీంద్రబాబు మాట్లాడుతూ 2014 సంవత్సరం నుండి 2015 వరకు విద్యా సంఘం డాక్టర్ గోళ్ళమూడి రాజ సుందరం బాబు నాయకత్వంలో చేసిన నిరంతర పోరాటం వలన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ స్థాపన 2016 మార్చి 29న హైదరాబాదులో రాష్ట్ర అసెంబ్లీలో అప్పటి ప్రభుత్వం ప్రకటించిందన్నారు.తనంతరం 2017 సంవత్సరంలో ఏప్రిల్ 14న అమరావతిలో చంద్రబాబు ప్రభుత్వం శంకుస్థాపన చేసింద న్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తరువాత 2020 అక్టోబర్ 8న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విజయవాడ లోని స్వరాజ్ మైదానంలో 18 యకరాలలో రూ 400 కోట్ల బడ్జెట్ తో విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేసారన్నారు.ప్రపంచంలో ఎక్కడా లేని ఎత్తయిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం నిర్మించి జాతి అంకితం చేయబోవటం హర్షించ దగినదన్నారు.ప్రపంచంలో ఆంధ్రప్రదేశ్ గొప్ప గుర్తింపు వచ్చిందని పేర్కొన్నారు. న్యాయవాది కొనకాల ప్రసాదు మాట్లాడుతూ పల్నాడు జిల్లా సత్తెనపల్లి రూరల్ మండలం పెద్దమక్కిన గ్రామం లో పల్లిలో 27 అడుగుల ఎత్తులో అంబేద్కర్ సమానత్వం గుడిని డాక్టర్ గోళ్ళమూడి రాజ సుందరంబాబు నిర్మించినట్లు తెలిపారు. భారతదేశంలో ప్రధానంగా రాష్ట్ర స్థాయి లో ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఏర్పాటుకు, రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్,రిజర్వేషన్ సాధించిన ఘనత 125 అడుగుల అంబేద్కర్ విగ్రహా సాధనలో డాక్టర్ గోళ్ళమూడి రాజ సుందరంబాబు సేవ లను ప్రభుత్వం,రాజకీయ నాయకులు గుర్తించాలన్నారు. జనవరి 19వ రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ స్వరాజ్ మైదానంలో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటుచేసిన, అంబేద్కర్ విగ్రహన్ని ప్రారంభించబోతున్న ఈ తరుణంలో డాక్టర్ గోళ్ళమూడి రాజ సుందరం బాబు చేసిన నిరంతర పోరాటాన్ని రాష్ట్ర ప్రభుత్వం,అన్ని రాజకీయ పార్టీలు గుర్తించి తగిన విధంగా సత్కరించాలనిఅన్నారు.గత 30 సంవత్సరా లుగా నిస్వార్ధంగా నిరంతరం దళిత గిరిజన ప్రజల ఉన్నతికి సంక్షేమానికి కృషిచేసిన రాజా సుందరం బాబు సేవలను గుర్తించాలని వారి కోరారు.ఈ సమావే శంలో ఐక్య సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు చీకటి యువ తేజ, ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు నీలా సురేష్,యానాది మహాసభ రాష్ట్ర నాయకులు పూరేటి మాణిక్యరావుతదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు

- మాజీ ఎమ్మెల్యే కదిరి



కనిగిరి, మేజర్‌న్యూస్: తెలుగు సంప్రదాయాలలో భాగంగా వస్తున్న సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతిని తీసుకరాగలదని మాజీ ఎమ్మెల్యే, వైసీపి నాయకులు కదిరి బాబురావు అన్నారు. పాడి పంటలకు ఎటువంటి లోటు లేకుండా సస్యశ్యామలంగా రైతులందరూ సుభిక్షంగా ఉంటూ మరెన్నో ఇలాంటి ఆనందోత్సవాలను జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కనిగిరి నియోజకవర్గం ప్రజలకు మాజీ ఎమ్మెల్యే ,వైసీపి నాయకులు కదిరి బాబురావు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. భోగి భోగ భాగ్యాలను, సంక్రాంతి సుఖ సంతోషాలను, కనుమ కమణీయమైన అనుభూతులను అందించాలని అవి మీ జీవితాల్లో వెల్లివిరియాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ పండుగను కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల నడుమ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## అనుమతి లేకుండా తరలిస్తున్న 15 మద్యం సీసాలు స్వాధీనం




టంగుటూరు, మేజర్‌న్యూస్: అనుమతి లేకుండా తరలిస్తున్న 15 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఖాదర్ బాషా తెలిపారు. జిల్లా ఎస్పీ మల్లికాగర్గ్ ఆదేశాలతో సింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం టంగుటూరు సమీపంలోని టోల్ ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా బెంగుళూరు నుండి విజయవాడ వెళ్తున్న శ్రీ వెంకట కనకదుర్గ ట్రావెల్స్ బస్సులో పొదిలి గ్రామం, బాలాజీ నగర్‌కు చెందిన మట్టే రాఘవులు వద్ద గల బ్యాగ్‌ను తనిఖీ చేస్తుండగా అందులో అనుమతి లేకుండా 15 మద్యం సీసాలను తరలిస్తుండగా వాటిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఖాదర్ బాషా తెలిపారు. రాఘవులను అదుపులో తీసుకున్నట్లు తెలిపారు. అదుపులో తీసుకున్న రాఘవులును ఒంగోలు కోర్టుకు హాజరుపరచనున్నట్లు ఎస్సై ఖాదర్ బాషా తెలిపారు.

## వాసవి వనిత క్లబ్ ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు



మార్కాపురం, మేజర్‌న్యూస్: వాసవి వనిత క్లబ్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా గాంధీ బజారులో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు గార్లపాటి రామకృష్ణ కార్యదర్శి బచ్చు ప్రభాకర్, కోశాధికారి పాదర్తి హరిబాబు, వనిత క్లబ్ అధ్యక్షులు సూరే శ్రీదేవి, శ్రీలక్ష్మి, ధనలక్ష్మిలు ఈ కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ మాజీ గవర్నర్లు గోళ్ళ వరలక్ష్మి, సూరే ఉమాదేవి, దేశప్రసాదు, జోనల్ చైర్మన్లు నారాయణ, వెంకటేశ్వర్లు, తడికమళ్ళ పద్మావతి, నారాయణ, లావణ్య, సూరేకేశవ పాల్గొన్నారు.



# నన్ను ఆశీర్వదించండి: తాటిపర్తి చంద్రశేఖర్



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక సెవెన్ హిల్స్ ఫంక్షన్ హాల్ నందు యర్రగొండపాలెం నియోజకవర్గస్థాయి వైఎస్ఆర్సిపి నాయకుల ఆత్మీయ కలయిక సమావేశం శనివారం యర్రగొండపాలెం నియోజకవర్గ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. సెవెన్ హిల్స్ ప్రాంగణం అంతా యర్రగొండపాలెంలోని వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు కార్యకర్తలతో ప్రాంగణమంతా జన సందోహం ఏర్పడింది. కార్యక్రమానికి సంబంధించి తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ నన్ను యర్రగొండపాలెం నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి, ఈ ప్రాంత రాష్ట్ర పరిశీలకులు విజయసాయి రెడ్డికి, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డికి, జిల్లా అధ్యక్షులు మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డికి ముందుగా అభినందనలు తెలిపారు. అలాగే యర్రగొండపాలెం నియోజకవర్గంలోని ఏ ఒక్కరిని వదలను, ప్రతి వ్యక్తిని కలుపుకుంటూ ముందుకు వెళ్తానని తెలుపుతూ, మనందరం జగనన్న సైనికులం, అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఏ సమయంలోనైనా నన్ను కలిసి సమస్యలు తెలుపుకోవచ్చునని, నాకు వెన్నంటి ఉండి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి చంద్రశేఖర్ ధన్యవాదాలు తెలిపారు. అలాగే అందరము కలిసి కట్టుగా వచ్చే ఎన్నికలలో పనిచేసి అత్యధిక మెజారిటీతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి బహుమతిగా అందజేద్దామని తెలిపారు. ఈ ఆత్మీయ కలయిక కార్యక్రమానికి యర్రగొండపాలెం నియోజకవర్గంలోని ఏఎంసీ చైర్మన్ సింగారెడ్డి నాగమణి పోలు రెడ్డి యర్రగొండపాలెం ఎంపీపీ కంచర్ల కిరణ్ గౌడ్ యర్రగొండపాల్యెం జడ్పిటిసి సిహెచ్ విజయ్ భాస్కర్ యర్రగొండపాలెం మండల కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి పెద్ద దోర్నాల ఎంపీపీ గుమ్మా యల్లేష్ పద్మజ జడ్పిటిసి డుమావత్ లతా బాయ్ చంద్రశేఖర్ నాయక్. మండల కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి. మేజర్ సర్పంచ్ చిత్తూరు హారిక. వైసీపీ పర్చూరు సీతారామయ్య. దర్శనం నాగయ్య. మాజీ జెడ్పిటిసి దుగ్గపూడి వెంకటరెడ్డి మాజీ జెడ్పిటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి. వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఎస్కే అబ్దుల్ మజీద్ సొసైటీ ప్రెసిడెంట్ వెన్న కాశిరెడ్డి. మాజీ సర్పంచి వైలింగారెడ్డి. వైఎస్ఆర్సిపి నాయకులు అల్లు వెంకటరమణారెడ్డి వెన్న వెంకటేశ్వర రెడ్డి. సర్పంచ్ వెంకటరామయ్య. నల్లగొండ సర్పంచ్ తిరుపతయ్య. యక్కంటి సుబ్బారెడ్డి. త్రిపురాంతకం ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి మాజీ జెడ్పిటిసి ఆళ్ళఆంజనేయ రెడ్డి. పుల్లలచెరువు ఏఎంసీ మాజీ చైర్మన్ మండల కన్వీనర్. సుబ్బారెడ్డి. మాజీ ఎంపీపీ ఎం సుబ్బారెడ్డి వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమా నులు, పెద్దారవీడు, దోర్నాల, ఎర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, మండలాలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సచి వాలయ కన్వీనర్లు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఆలయాలకు విరాళాలు అందజేసిన రంగస్వామి గౌడ్



సందర్భంగా ఆలయాల అభివృద్ధికి విరాళాలు అందజేసిన ఇండ్ల రంగస్వామి గౌడ్ దంపతులను ఆలయ కమిటీల ప్రతినిధులు అభినందించారు.

మార్కాపురం, మేజర్‌న్యూస్: డివిజన్ కేంద్రమైన మార్కాపురం పట్టణంలోని పలు ఆలయాల అభివృద్ధికి బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇండ్ల రంగస్వామి గౌడ్ దంపతులు ఆదివారం విరాళాలు అందజేశారు. అందులో భాగంగా శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానం గోపురాల అభివృద్ధికి రూ.1,00,116లను ఆలయ కమిటీ చైర్మన్ పెనుగొండ కేశవరావుకు, తూర్పు బజారులోని బంగారమ్మ ఆలయానికి రూ.50,116 లను ఆలయ కమిటీకి, అలాగే కంభం రోడ్డులో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి రూ.51,116లను ఆలయ కమిటీ చైర్మన్ చక్కా మాల కొండ నరసింహ రావులకు బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇండ్ల రంగస్వామి గౌడ్ దంపతులు అందజేశారు. ఈ

## హైవెండ్ లో ఘనంగా ఫేర్ వెల్ డే వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదివినట్లైతే పదిలో అద్భుత ఫలితాలు సాధించవచ్చని బాపట్ల వ్యవసాయ కళాశాల డీన్ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రం మైన కర్లపాలెంలోని హైవెండ్ హైస్కూల్లో శనివారం 9వ , 10 వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ ఏర్పాటు చేయగా శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులందరు ఏకాగ్రత తో చదివి మంచి మర్కులు సాధించాలని సూచించారు. కోర్కె ఒక్కటే ఉంటే సరిపోదని ఆశయ సాధన మెండుగా ఉండాలని పేర్కొన్నారు. శ్రీనివాస్ ను ముందుగా బొకేలతో ఘన స్వాగతం పలికారు. మేనేజింగ్ డైరెక్టర్ బొడ్డు సాయిమహేంద్రబాబు, డైరెక్టర్ పెదమల్లు చాందినిలు మెమోంటో , దుశ్శాలువాతో డిన్ శ్రీనివాస్ ను ఘనంగా సత్కరించారు. విశిష్ఠ అతిథులుగా విచ్చేసిన ప్రముఖ వక్త నందనవనం శ్రీనివాసరావు, అడిటర్ పుష్పాల సాయిబాబులను దుశ్శావాలుతో ఘనంగా సన్మానించారు. 9,10 వతరగతి విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను విశేషంగా ఆకర్షించాయి. 10 తరగతి పరీక్షలకు -అట్టలు , జామెంట్రి బాక్స్ లను పంపిణీ చేశారు. 10 తరగతి విద్యార్థులకు ఉపాద్యాయులు, 9వ తరగతి విద్యార్థులు అల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంను పాఠశాల చైర్మన్ పెదమల్లు ఉదయ చంద్రరావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రఫీ, షర్మిళా బేగం, రామలక్ష్మి, రవళి, ఆషాబి, నేహ, పిఇటి రాయపూడి గోపిచంద్, అదినారాయణ ,మంతెన నరసింహమూర్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో పంచాయతీ కార్యదర్శి మృతి



నిజాంపట్నం, మేజర్ న్యూస్: నిజాంపట్నం గ్రామ మేజర్ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న పి.అజయ్ కుమార్ రెడ్డి శనివారం ఉదయం తెనాలి లోని అయన నివాసంలో గుండె పోటుతో మృతి చెందారు.అయన మృతి పట్ల నిజాంపట్నం ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల హరనాథ్ బాబు, ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి, ఎంపీటీసీ.నాజర్ ఖాన్, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, పలువురు సంతాపం వ్యక్తం చేశారు.తెనాలిలో అయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.విధి నిర్వహణలో తన బాధ్యతలను ఎంతో నిబద్ధతో పనిచేస్తూ అందరితో కలివిడిగా ఉండే అజయ్ కుమార్ మృతి తీరని లోటని వారు విచారం వ్యక్తం చేశారు.

# బాపట్ల జిల్లా ప్రజలందరికీ మకర సంక్రాంతి శుభాకాంక్షలు

- ◆ సంక్రాంతి పండుగ ముసుగులో కోడి పందాలు, గుండాట, జూదము నిర్వహించుట నిషేధం
- ◆ అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాము
- ◆ జూద క్రీడలు వద్దు సంప్రదాయ క్రీడలు ముద్దు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాల మేళవింపుతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి జరుపుకునే సంక్రాంతి నూతన వెలుగులను, సంతోషాలను నింపాలని ఎస్పీ ఆకాక్షించారు. సంక్రాం తి పండుగ ముసుగులో కోడి పందాలు, గుండాట, జూదము నిర్వహించుట నిషేధమని, ఎటువంటి జూద క్రీడలు నిర్వహించవద్దని, గతంలో కోడిపందాలు నిర్వహించిన, ఆడిన వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. జిల్లాలో గతంలో కోడిపందాలు నిర్వహి ంచిన ప్రాంతాలలో, అనుమానిత ప్రదేశాలలో గస్తీ నిర్వహిస్తున్నామని, ఇప్పటికే ప్రభావిత గ్రామాలలో పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేశామన్నారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి కోడి పందాలు, గుండాట, జూదము కోడి పందాలలో పాల్గొన్నా, నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.



## బీసీలకు 'వెన్ను దన్ను'గా ఎన్టీఆర్, చంద్రన్న

### - మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి, మేజర్‌న్యూస్: బీసీలకు టీడిపి ప్రభుత్వం ఎన్టీఆర్, చంద్రబాబు వెన్ను దన్నుగా నిలిచిందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో శనివారం బిసిలకు పథకాలకు సంభందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూమత్స్యకారులకు వలలు, పడవలు, ఇతర పరికరాలను 90శాతం వరకు సబ్సిడీతో అందించి చెరువులు, రిజర్వాయర్లలో చేప పిల్లలు వదిలి వాటి వేట హక్కులు మత్స్యకార సహకార సంఘాలకు అప్పగించడం జరిగిందన్నారు.చేనేత కార్మికుల పెన్షన్ రూ.200 నుంచి రూ.2000 పెంపు. నేత కార్మికుల కోసం 100 యూనిట్ల ఉచిత విద్యుత్. వలలు, పడవలు, ఇతర పరికరాలను 90శాతం వరకు సబ్సిడీ తో ఇచ్చినట్లు తెలిపారు. బోయ, వాల్మీకి ఫెడరేషన్ ఏర్పాటు, కార్పొరేషన్ ద్వారా రూ. 120 కోట్ల రుణాలు. ఎస్టీల్లో చేర్చేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసినట్లు చెప్పారు. నాయి బ్రాహ్మణులకు సెలూన్లకు 110 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 90 శాతం సబ్సిడీతో సెలూన్లకు పరికరాలు, బ్యూటీషియన్ శిక్షణ, రూ.3 లక్షల వరకు సబ్సిడీతో రుణాలిచ్చారని పేర్కొన్నారు. రజకులకు వాషింగ్ మెషిన్లు పంపిణీ తోపాటు ఆదరణతో ఇస్త్రీ పెట్టెలు, 821 దోబీఘాట్లు నిర్మించి ఉచిత విద్యుత్. కార్పొరేషన్ ద్వారా రూ.166.44 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. గీత కులాలు వారికి ప్రత్యేక కార్పొరేషన్ తద్వారా 5 ఏళ్లలో రూ. 105 కోట్ల లోన్లు. ద్విచక్ర వాహనాలతో పాటు చెట్లు ఎక్కే యంత్రాల పంపిణీ చేసినట్లు తెలిపారు.యాదవ కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా ఐదేళ్లలో (2014-19) రూ. 278 కోట్లు ఖర్చు, పెరటి కోళ్ల పెంపకానికి 30 కోట్లు. ప్రకృతి వైపరీత్యాలలో మరణించిన జీవాలకు కేవలం రూ. 5 ప్రీమియంతో ఇన్సూరెన్స్. చనిపోయిన ప్రతి జీవానికి రూ. 5-6 వేలు చొప్పున ఇన్సూరెన్స్ చెల్లించినట్లు తెలిపారు.ఒక్క అవకాశమని అడిగి పదవిలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీ సోదరులకు తీరని అన్యాయం జరిగిందని విమర్శించారు .సరైన ఆర్థిక ప్రణాళిక లేకుండా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థని అతలాకుతలం చేసి బీసీలకు ఉపాధి అవకాశాలు, అభివృద్ధి లేకుండా చేసిందన్నారు.ఇచ్చిన వాగ్దానాలను కూడా అమలు పరచకుండా 55 నెలల నియంత పాలనలో బీసీలపై దాడులు చేయించి వారిని ఆర్థికంగానే కాకుండా మానసికంగా దెబ్బ తీసే ప్రయత్నం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు శివ కాశయ్య, శ్యామల వెంకటేశ్వర్లు, వీరయ్య, బాలనారాయణ, బ్రహ్మం గౌడ్ పాల్గొన్నారు.

## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఇంటూరినాగేశ్వరరావు



కందుకూరు, మేజర్‌న్యూస్: తెలుగు లోగిళ్ళలో అతి ముఖ్యమైన పెద్ద పండుగ సంక్రాంతి. ఈ పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు తీసుకురావాలి టిడిపి కందుకూరు నియోజవకర్గం ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు. ప్రతి ఇంట్లో భోగభాగ్యాలు, సుఖశాంతులు, ఆయురారోగ్యాలు నిండాలని, ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ఎక్కడ ఉన్నా సంక్రాంతిని సంతోషంగా జరుపు కోవాలన్నారు. పండుగ వేళ సంతోషంగా గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## కందుకూరు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలుతెలిపిన కోటపాటి జనార్దన్‌రావు



కందుకూరు, మేజర్‌న్యూస్: రంగవల్లుల లోగిళ్లు, పచ్చని తోరణాల వాకిళ్ళ, భోగభాగ్యాల భోగితో ప్రారంభమయ్యి కమ్మని కనుమతో ముగిసే సంక్రాంతి ప్రతిఇంటా నవక్రాంతిని నింపాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పారిశ్రామికవేత్త కోటపాటి జనార్దన్ రావు ఆకాంక్షించారు. తెలుగు సంప్రదాయానికి ప్రతీక అయిన ఈ సంక్రాంతి సందర్భంగా వారు ప్రజలకు, తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులకు, కార్య కర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. రైతన్నలు, ప్రజల జీవితాల్లో ఈ సంక్రాంతి మరింత మేలును చేకూర్చాలని, ఆ భగవంతుడు సరికొత్త వెలుగులు నింపాలని అభిలషించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యేలా టిడిపి నాయకులు, కార్యకర్తలు సంక్రాంతి పండుగ నూతన ఉత్సాహం నింపాలని కోరుకుంటున్నట్లు కోటపాటి తెలిపారు.

# కందుకూరు అభివృద్ధి కోసం కలిసిరండి

- జగన్ చేతుల్లో ఆంధ్రాకు కోలుకోలేని దెబ్బ
- రాష్ట్రం అప్పుల్లో... ప్రజలు చీకట్లో...
- మార్పు తీసుకొద్దాం... భవిష్యత్తును బాగుచేసుకుందాం
- భారీగా తరలివచ్చి అభిప్రాయాలు పంచుకున్న ఉద్యోగులు, గ్రాడ్యుయేట్లు
- ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రొఫెషనల్స్ సమావేశం




కందుకూరు, మేజర్‌న్యూస్: అడుగడుగునా దోపిడీకి గుర్తై, నాలుగున్నరేళ్ళుగా నరకాన్ని చూస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రజల తలరాతలు మార్చే బాధ్యత విద్యావంతులు, ఉద్యోగులు, మేధావులపై ఉందని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కందుకూరులోని వెంగమాంబ ఫంక్షన్ హాల్ లో మీట్ విత్ ప్రొఫెషనల్స్ పేరుతో శనివారం సాయంత్రం భారీ సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, ముఖ్యఅతిథిగా తెలుగు ప్రొఫెషనల్ వింగ్ రాష్ట్ర అధ్యక్షురాలు పొడపాటి తేజస్విని పాల్గొన్న కార్య క్రమంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదని, జగన్మోహన్ రెడ్డి అనే ఒక్క వ్యక్తి కారణంగా ఏడు కోట్ల మంది జీవితాలు ప్రమాదంలో చిక్కుకున్నాయని వ్యాఖ్యానించారు. దేశంలో ఎక్కడికెళ్ళినా, ఆంధ్రప్రదేశ్ దీనస్థితి గురించి, దుర్మార్గపు చేతగాని పరిపాలన గురించి కథలు కథలుగా చెప్పుకొని జాలిపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క లక్షల కోట్ల అప్పులు, మరోపక్క ప్రకృతి వనరుల దోపిడీ, ఇంకోవైపు విచ్చలవిడి దౌర్జన్యాలతో రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టారని అన్నారు. మన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో అగ్రస్థానంలో ఆదర్శంగా నిలిచిన మనం, ప్రస్తుతం అట్టడుగు స్థాయికి చేరి ఢిల్లీ వీధుల్లో అప్పుల కోసం జోలె పట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు నెల నెలా జీతాల కోసం ఎదురు చూడడమే పెద్ద దౌర్భాగ్యం అన్నారు. ప్రజల ప్రాణాలకు ఆస్తులకు, వైసీపీ పాలనలో రక్షణ లేదని, అవినీతి అక్రమాలపై నోరు తెరిచి ప్రశ్నించిన వారిని నిర్దాక్షిణ్యంగా చంపి డోర్ డెలివరీలు చేస్తున్నారని నాగేశ్వరరావు మండిపడ్డారు. ఈ ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో మన రాష్ట్రానికి తెలుగుదేశం పార్టీ అవసరం, నారా చంద్రబాబు నాయుడు అవసరం ఎంతో ఉందని నాగేశ్వరరావు గుర్తు చేశారు. గతంలో ముందుచూపుతో ఐటీ రంగానికి పునాదివేసి, పల్లెటూరి బిడ్డల భవిష్యత్తును మార్చిన చంద్రబాబు నాయుడు విజనరీ ఇప్పుడు మనకు మళ్ళీ తప్పక కావాలన్నారు. అందుకే దగాపడ్డ ప్రతి ఒక్కరూ ఆయన రాక కోసం వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారని చెప్పారు. ఉద్యోగులు, మేధావులే బాధ్యతను భుజాన వేసుకుని రాష్ట్రంలో మార్పుకు నాంది పలికేలా చూడాల్సిన సమయం వచ్చిందని నాగేశ్వరరావు అన్నారు.





దివి శివరాం మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అనే ఆర్థిక ఉగ్రవాదిని నమ్మి ఓటేయడం మనం చేసిన పెద్ద తప్పని, దాన్ని సరి చేసుకోవాల్సిన అవకాశం ఇప్పుడు మన ముందుందన్నారు. మీరు తీసుకోబోయే నిర్ణయంతో బిడ్డల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉందని ఆయన గుర్తు చేశారు.

పొడపాటి తేజస్విని మాట్లాడుతూ ఐటీ ఉద్యోగుల ఆరాధ్య దైవం నారా చంద్రబాబునాయుడు అని, ఆయనను మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు అందరూ కష్టపడాలని కోరారు. పల్లె పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వైసిపి ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలు, అవినీతి కథనాలకు సంబంధించిన పేపర్లను భోగిమంటల్లో వేసి తగలబెట్టి నిరసనను తెలియజేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఐటీ ఉద్యోగులు, ఇంటూరి నాగేశ్వరరావుతో అభిప్రాయాలను పంచుకున్నారు. ఇంటూరి నాగేశ్వరరావు బదులిస్తూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని నియోజకవర్గ అభివృద్ధిపై తాను సరికొత్త ప్రణాళికలతో ముందుకు వెళతానని తెలియజేశారు. కందుకూరు ప్రాంతం నుంచి వలసలను నివారించడంలో భాగంగా కొత్త పరిశ్రమలు ఏర్పాటుకు శ్రీకారం చుడతానని, పోర్టు అనుబంధ పరిశ్రమలు, ఇంకా మామిడి సపోటా అనుబంధ పరిశ్రమల ఏర్పాటుతో వేల మందికి ఉద్యోగాలు కల్పించే ప్రతిపాదనలను సిద్ధం చేసుకున్నట్లు నాగేశ్వరరావు ప్రకటించారు. అలాగే వ్యవసాయ రంగానికి సంబంధించి రాళ్లపాడు రిజర్వాయర్ సమర్ధ నిర్వహణ, వాటా ప్రకారం సోమశిల నీళ్లు తరలింపు, రాళ్లపాడు ఎడమ కాలువ నిర్మాణం తదితర అంశాల్లో తాను ప్రత్యేక దృష్టి పెడతానని చెప్పుకొచ్చారు.

ఈ కార్యక్రమంలో ఐటిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టిపాటి వంశీ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొబ్బూరి వెంగళరావు, తెలుగు ప్రొఫెషనల్ వింగ్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు సునీల్, ఐటీడీపీ అధ్యక్షులు షేక్ రసూల్, కందుకూరు నియోజకవర్గ ప్రొఫెషనల్ వింగ్ కోఆర్డినేటర్ పువ్వాడి మౌనిక, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వర రావు, మండల పార్టీల అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, జనిగర్ల నాగరాజు, మాదాల లక్ష్మి నరసింహం, నార్నే రోశయ్య, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, నియోజకవర్గ ఐటీడీపీ కమిటీ సభ్యులు, ఇంకా పలువురు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంక్రాంతిని ఆనందంగాజరుపుకోవాలి

### - ఇంటూరి రాజేష్



కందుకూరు, మేజర్‌న్యూస్: భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను కందుకూరు నియోజకవర్గ ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని, ప్రతి ఇంటిలో ఆనందం వెల్లి విరియాలని నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు ప్రజలందరూ జరుపుకునే పెద్ద పండుగ సంక్రాంతి అని, దేశ విదేశాల్లో ఎక్కడ ఉన్నా ఈ పండుగకు సొంత గ్రామాలకు వచ్చి కుటుంబ సభ్యులతో కలిసి పండుగ నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. గ్రామాల్లో తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా గత పది రోజుల నుంచి పండుగ వాతావరణం కనిపిస్తుందన్నారు. పండుగ వేళ ఉదయాన్నే హరిదాసుల కీర్తనలు, ఇళ్ళ ముంగిట గొబ్బెమ్మలు, రంగవల్లులు, గంగిరెద్దుల విన్యాసాలు అలరిస్తున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించేలా టిడిపి నాయకులు, కార్యకర్తల్లో సంక్రాంతి పండుగ నూతనోత్సాహం నింపాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్



కందుకూరు,మేజర్‌న్యూస్: చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లా ప్రజలకు, తెలుగు దేశం పార్టీ శ్రేణులకు తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి పండగ తెలుగువారి కుటుంబాల్లో ఆనందాలు వెల్లివిరియాలని అన్నారు. తెలుగువారికి అతి ముఖ్యమైన సంక్రాంతి పండుగ తెలుగువారు ప్రతి ఒక్కళ్ళూ ఎక్కడ ఉన్నా కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సవాల తో సంక్రాంతి పండగ జరుపుకోవాలని ఎమ్మెల్సీ శ్రీకాంత్ సూచించారు. భోగ భాగ్యాలతో భోగి, సకల సుఖాలతో సంక్రాంతి, మూగజీవాల పూజతో కనుమ పండుగలు జరుపుకోవాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సౌఖ్యాలతో ఉండాలని ప్రజలకు ఎమ్మెల్సీ శ్రీకాంత్ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా సొంత గ్రామాలకు వచ్చి వెళ్ళేటప్పుడు నెమ్మదిగా, జాగ్రత్తగా, తమ వాహనాలను నడుపుకుంటూ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎమ్మెల్సీ శ్రీకాంత్ వారికి విజ్ఞప్తి చేశారు.







# అన్న గారి స్ఫూర్తి.. బాబు ఆశయం నా లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి** అని చెప్పారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసి యువతకు ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విశాలంగా విస్తరించి ఉన్న సముద్ర తీరానికి అనుసంధానంగా పరిశ్రమలు నెలకొల్పి ఆర్థికంగా యువతను బలోపేతం చేసేందుకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. అనేక సమస్యలతో సతమవుతవుతున్న బాపట్ల సమస్యల వాడిని పార్లమెంటులో వినిపించేందుకు బాపట్ల ఎంపి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం చంద్రబాబు కల్పిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంటులో ఏడు నియోజకవర్గాల్లో ప్రజలకు, నాయకులను పరిచయం చేసుకుందామని ఈ ప్రజా పరిచయ వేదికను ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లా జనసేన సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పాలన అంతమొందించేందుకు టిడిపి పార్టీ ఎంపి అభ్యర్థిగా సుందర్ రావు పోటీ చేస్తే వారి



విజయానికి జనసేన పూర్తి సహకారం అందిస్తుందన్నారు. తొలుత పట్టణంలో చీలు రోడ్డు సెంటర్ నుండి ఓపెన్ టాప్ జీపుపై ప్రజలకు అభివాదం చేస్తూ ప్రసాదరావు పరిచయ వేదిక ప్రాంగణానికి చేరుకున్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మాజీ మహిళా అధ్యక్షురాలు తేళ్ల అరుణ, టిడిపి రాష్ట్ర ఎస్ఎస్ఎల్ ప్రధాన



కార్యదర్శి దేవత సుందరరావు, కోటి ఆనంద్, సంతనూతలపాడు టిడిపి నాయకులు రంప తోటి అంకారావు, కంచర్ల సతీష్, దేవరపల్లి బాబురావు, సత్తెనపల్లి ఏఎంసీ మాజీ ఛైర్మన్ మొక్కపాటి రామచంద్రరావు, సత్య పల్లవి, గోవిందరావు, చింతగుంపల ప్రాంత టిడిపి నాయకులు పాల్గొన్నారు.

















## ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు - జంకె వెంకటరెడ్డి



మార్కాపురం,మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా వైకాపా అధ్యక్షుడు, మాజీ శాసన సభ్యులు జంకె వెంకటరెడ్డి. ప్రకాశం జిల్లా ప్రజలకు, మార్కాపురం నియోజకవర్గం ప్రజలకు జంకె వెంకటరెడ్డి శనివారం ప్రకటనలో సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా ప్రజలందరూ ఈ పండగను ఆనందంగా జరుపుకోవాలని, భోగ భాగ్యాలతో, సమృద్ధిగా పాడి పంట లతో, కుటుంబ సభ్యులందరితో కలసి సంతోషంగా ఈ పండుగ వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో సంక్రాంతి ఉత్సవాలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉల వపాడులో వేంచేసి యున్న శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో సంక్రాంతి ఉత్స వాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కే.పి.వి ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14వ తేదీ భోగి పండుగ సందర్భంగా ఉదయం నుండి పూజా కార్యక్రమాలు రాత్రి 8 గంటలకు గోదాదేవి అమ్మవారి కళ్యాణ మహోత్సవం, అనంతరం శ్రీస్వామివారి గ్రామోత్సవం, 15న సంక్రాంతి పండుగ సందర్భంగా ఉదయం పూజా కార్యక్రమాలు రాత్రి గ్రామోత్సవం, 16వ తేదీ కనుమ పండుగ సందర్భంగా ఉదయం నుండి స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు సాయం త్రం 6 గంటల నుండి శ్రీ స్వామి వారి తెప్పోత్సవం రాత్రి తొమ్మిది గంటలకి స్వామివారి గ్రామోత్సవాలు జరుగును. చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులు స్వామివారి ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా ఆయన కోరారు.

## భారత్ వికసిత్ సంకల్ప యాత్ర



మార్కాపురం, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుచున్న భారత్ వికసిత్ సంకల్పయాత్ర మార్కాపురం మండలం కే.కొత్తపల్లి గ్రామాలలో జరి గినది. ఈ కార్యక్రమంలో మండల గెజిటెడ్ అధికారులు అందరూ పాల్గొని కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రజలకు వివరించడం జరిగినది. డిజిటల్ స్క్రీన్ మీద సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు చూపించడం జరిగినది. ఈ కార్యక్ర మాలలో ప్రజలు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు సంకల్పయాత్ర అసెంబ్లీ ఇన్చార్జ్ సైకం శివప్రసాదరెడ్డి, మార్కాపురం అసెంబ్లీ బిజెపి ఇన్చార్జి పివి కృష్ణారావు, జిల్లా ఉపాధ్యక్షులు కెవి రమణ రావు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ ప్రజల జీవితాల్లో నూతన ఉత్సాహం నింపాలి

- సంక్రాంతి శుభాకాంక్షలు పువ్వాడి, ఏలూరి, బొల్లా, యారవ






పామూరు, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ ప్రజల జీవితాల్లో నూతన ఉత్సాహం నింపాలని సంక్రాంతి పండుగ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగు రైతు ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, టిడిపి యువ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త యారవ శ్రీనివాసులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ ప్రజలకు సంతోషాలతో భోగభాగ్యాలతో ధన ధాన్యాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలు కుటుంబాలకు అందజేయాలన్నారు సూచించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే సన్నిహితులు బంధువుల తోటి సంక్రాంతి పండుగ సరదాగా సాగాలని కోరుకు న్నారు. సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలన్నారు.

# పల్లె పల్లెకు హనిమి రెడ్డి పర్యటన

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలో శనివారం వెలమవారిపాలెం గ్రామంలో పల్లె పల్లెకు హనిమి రెడ్డి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంఛార్జి పానెం చిన్న హనిమిరెడ్డికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం గ్రామంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. అనంతరం భారీ జన సంద్రోహం నడుమ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు అడుగడుగునా ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగారు. అనంతరం గ్రామంలో జరిగిన సభలో హనిమి రెడ్డి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు మరిన్ని సేవలు చేరువయ్యాయని తెలియజేశారు. వృద్ధాప్య పింఛను మూడు వేలకు చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి దేనని మరొకసారి గుర్తు చేశారు. అద్దంకి నియోజకవర్గం ఇంకా మరింత అభివృద్ధి చెందాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తోడుగా అండగా ఉండి మరొకసారి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని అద్దంకి నియోజకవర్గంలో హనిమిరెడ్డి అనే నన్ను మీరు మీ కుటుంబ సభ్యులలో ఒకడిగా భావించి వచ్చే ఎన్నికల్లో మీ పూర్తి మద్దతు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇచ్చి అఖండ మెజార్టీతో అద్దంకి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో



ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, వైస్ ఎంపీపీ ఇప్పల వెంకట సుబ్బారెడ్డి, సర్పంచ్ నూనె ప్రభు దాసు, మండల జెసిఎస్ ఇంఛార్జి నరేష్,గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దల మరియబాబు, గ్రామ వైఎస్ఆర్సీపీ నాయకులు మామిళ్లపల్లి చిరంజీవి రావు, ఒద్ది వెంకటేశ్వర రావు, వివిధ హోదాలలో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య లేకుండా చూడాలి



దొనకొండ, మేజర్‌న్యూస్: సరైన వర్షాలు లేక భూగర్భ జలాలు అడగండిపోవడంతో మంచిని సమస్య తలెత్తుతుందని అలాగే రానున్నది. వేసవి కాలం గనుక ఎక్కడ కూడా మంచినీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ఎంపీపీ బోరిగొర్ల ఉషామురళి అన్నారు. స్థానిక మండల పరిజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ బర్గర్ల ఉష మురళి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొని సమీక్ష నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రబీ సీజన్లో సాగు చేసిన పంటలను తప్పకుండా నమోదు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్య శాఖ నుంచి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీలో ఐదు లక్షల నుంచి 20 లక్షలకు పెంచారు మండలంలో జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీపీ బోరిగొర్ల ఉషా మురళి మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఒక్క అధికారి ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు తీర్చాలన్నారు.

## ఎస్పిని కలసిన బూచేపల్లి



దర్శి, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పి మలిక గర్గ్‌ని మాజీ ఎమెల్యే కలిశారు. జిల్లా ఎస్పి మలికగర్గ్‌ను దర్శి వై.సి.పి ఇంచార్జ్, మాజీ ఎమెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎస్పికి మాజీ ఎమెల్యే పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

## సంక్రాంతి సంబరాలు: గరికపాటి



దర్శి, మేజర్‌న్యూస్: జనసేన ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు ఏర్పాటు చేసినట్లు దర్శి నియో జకవర్గం జనసేన నాయకులు గరి కపాటి వెంకట్ తెలిపారు. అందులో భాగ ంగా ముగ్గుల పోటీలు ఏర్పాటు చేసిన ట్లు ఆయన తెలిపారు. 14న ముం డ్లమూరు, ఈదర, వీరయపాలెం, కురి చేడు గ్రామాలలో పోటీలను నిర్వహి స్తున్నట్లు తెలిపారు. 15న దొనకొండ, తోట వెంగన్న పాలెం గ్రామాలలో ము గ్గుల పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోటీలోని విజేతలకు మొదటి బహుమతి టేబుల్ టాప్ గ్రేయండర్, ద్వితీయ బహుమతి మిక్సీ తృతీయ బహుమతి రైస్ కుక్కర్ అందిస్తామని తెలిపారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సు లేషన్ బహుమతులు అందించనున్నట్లు తెలిపారు.

## అంగన్‌వాడీల పోరాటానికి టీడీపీ మద్దతు: మాజీ ఎమెల్యే పాపారావు



దర్శి, మేజర్‌న్యూస్: వైసిపి ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యమాన్ని అణిచివేయడం దుర్మార్గం అని, న్యాయమైన సమ్మె డిమాండ్స్‌ని పరిష్కరించాలని, వారికి వేతనాలు పెంచేవరకు తెలుగుదేశం, ప్రజా సంఘాలు ఉంటాయని మాజీ శాసన సభ్యులు నారాపుశెట్టి పాపారావు అన్నారు. దరిశి పట్టణ అధ్యక్షులు యాదగిరి వాసు, మహిళా నాయకులు యం. శోభారాణి, జిల్లా ఉపాధ్యక్షులు సంగా తిరపతి రావు, ప్రసంగించారు. క్లస్టర్ నాయకులు మధు, కనకం సైదా, జూపల్లి కోటేశ్వరరావు, కౌన్సిలర్స్ పసుపులేటి దత్తాత్రేయ ,ఇత్తడి దినకర్ పాల్గొని మద్దత్తు తెలిపారు. ఈ సమ్మెకి అంగన్ వాడీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎ.తిరపతమ్మ, రావెళ్ళ అజిత నాయకత్వం వహించగా, నాయకులు కె.బాలమ్మ, జయమ్మ, ప్రశాంతి, షేక్ ఫాతిమా, దేవిబాయి, నాగలక్ష్మి, పద్మావతి, కొమ్మిశెట్టి లక్ష్మి పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం



పామూరు, మేజర్‌న్యూస్: క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక ఆరోగ్యానికి దోహద పడతాయని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఉగ్రన్న యూత్ ఫోర్స్ టోర్నమెంట్ ను శనివారం పట్టణంలోని తూర్పు కోడిగుడ్లపాడు రహదారిలోని ఎర్ర దిబ్బ ప్రాంతం వద్ద మెగా క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, టిడిపి యువ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త యారవ శ్రీనివాసులు, ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షులు షేక్ గౌస్ బాషా, జనసేన జిల్లా కార్యదర్శి యలమందల, రహీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# 14వ రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శన

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:బాపట్ల పట్టణం సంక్రాంతి పండగ సందర్భంగా అన్నం సతీష్ ప్రభాకర్, ఎక్స్ ఎమ్మెల్సీ ఆధ్వర్యం లో తేది: 15-01-2024 సోమ వారం ఉదయం గం.8.00 ల నుండి అలపర్తి ఎన్ క్లేవ్, మ చ్చావారిపాలెం రోడ్డు, బాపట్ల నందు నిర్వహి స్తున్నట్లు తెలిపారు.బహుమ తులు: మొదటి బహుమతి బహు కరణ 30000/బిరామి డి రవిచంద్ర, గోపాళ్ళం రెడ్డియ్య. రెండవ బహుమతి బహుకరణ రూ.25,000/- కీ.శే.అన్నం వెంకటా చలం జ్ఞాపకార్థం వారి మనువళ్ళు

1. అన్నం శ్రీనివాసరావు2. అన్నం సతీష్ ప్రభాకర్ 3.అన్నం పవన్ కుమార్ మూడవ బహుమతి బహుకరణ రూ.20,000/- కీ.శే.లేళ్ళ రాధాకృష్ణమూర్తి(కృష్ణ), సామ్రాజ్యమ్మ జ్ఞా?వారి కుమారుడు లేళ్ళ నాగు. నాల్గవ బహుమతి బహుకరణ రూ. 15,000/- కీ.శే. రాతు మాణిక్యరావు వారి కుమారుడు రౌతు శ్రీను బాబు. ఐదవ బహుమతి బహుకరణ రూ.10,000/- కొట్రా వెంకట రామకృష్ణ. ఆరవ బహుమతి బహుకరణ రూ.5,000/- బండ్రెడ్డి తాతారావు (బుల్లితాత) పోటీలో పాల్గొన్న ప్రతి ఎడ్లజతకు ఇత్తడి బిందె బహుమతి కలదు బహుకరణ : కాపు సేవా సంఘం, బాపట్ల

**నియమ నిబంధనలు**

1) టైరు బండి తోలు ఎడ్ల జతలకు మాత్రమే ప్రవేశము.2) ఎడ్ల బల ప్రద ర్శన నాటు బండి ఆకురాధా పద్ధతిలో నిర్వహించబడును.3)బరువు 150 కేజిలు 1 1/2 (ఒకటిన్నర క్వింటాళ్ళు) 4) సమయం 10 పది నిమిషాలు5) ప్రతి ఎడ్ల జత వెంబడి అయిదుగురు మాత్రమే అనుమతిం పబడు ను.6) ఎంట్రీ ఫీజు : రూ.500/-లు మాత్రమే. గమనిక: పై ఎడ్ల బల ప్రదర్శనలో పాల్గొన దలచిన ఎడ్ల యజమానులది.14-01-2024 ఆదివారం సాయం కాలం గం.5-00 లోపు ఎంట్రీ ఫీజు కమిటి వారికి చెల్లించి, తమ పేర్లు నమోదు చేయించుకొ నవలెను.ది.15-01-2024 ఉదయం 8-00 గం.లకు డ్రా తీసి లాటరీ పద్ధతిలో సీరియల్ నెంబర్ ఇవ్వబడు ను. లైటింగ్ మరియు స్టేజి కీ?శే? తోట పార్థసారది జ్ఞాఎం తోట నవీన్ ఎడ్ల యజమానులకు భోజన సౌకర్యము కల్పించువారు:



కాపు సేవా సంఘం, బాపట్ల

ఎడ్లబల ప్రదర్శనకు నాటుబండి సమకూర్చువారు: పమిడిబోయిన వెంకటేశ్వర్లు, ముత్తాయపాలెం

ఎడ్ల బల ప్రదర్శనకు (రిఫరీ) న్యాయ నిర్ణేత : అన్నం శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్ సెంటెన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజ నీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాల

ఎడ్ల బల ప్రదర్శనకు వ్యాఖ్యాత: మడ తల నాగిరెడ్డి గుడి మల్కాపురం, మేళ్ళ చెరువు మండలం, సూర్యాపేట జిల్లా, తెలంగాణారా సంప్రదించవలసిన వారి పేర్లు మరియు ఫోన్ నెంబర్లు:1) ఆళ్ళ శ్రీనివాసరావు:81063747692) రౌతు శ్రీనివా సరావు: 9963160922 3) ధూళిపాళ్ళ శ్రీనివాసరావు:7801033 ఎటువంటి వాదోపవాదములకు తావు లేదు. తుది నిర్ణయం కమిటీ వారిదే అని తెలిపారు.

## హైకోర్టు జడ్జి జ్యోతిర్మయికి ఘన స్వాగతం



చీరాల, మేజర్ న్యూస్: మండలంలోని వాడరేవును సందర్శించేందుకు విచ్చేసిన హైకోర్టు జడ్జి జ్యోతిర్మయికి ఆర్డీవో పి సరోజిని మరియు తహశీల్దార్ కె ప్రభాకర్‌రావు లు ఘన స్వాగతం పలికారు. స్థానిక అతిధి గృహానికి చేరుకున్న హైకోర్టు జడ్జీ జ్యోతిర్మయిని ఆర్డీవో సరోజిని, తహశీల్దార్ ప్రభాకర్‌రావులు మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్ప గుచ్ఛం అందజేశారు. హైకోర్టు జడ్జీ జ్యోతిర్మయికి స్వాగతం పలికిన వారిలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరగవు

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: వాహనదారులు నిబంధనలు తప్పక పాటిస్తే ప్రమాధాలు జరగవని సీఐ శేషగిరిరావు గుర్తు చేశారు. నో యాక్సిడెంట్ డే సందర్భంగా శనివారం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని స్థానిక బస్టాండ్ కూడలి వద్ద వాహన దారులకు ప్రమాధాల నివారణకు పాటించాల్సిన నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ శేషగిరిరావు మాట్లాడుతూ వాహనాలలో సరైన పత్రాలు ఉండాలని, పరిమితికి మించి వాహనాలలో ప్రయాణికులను ఎక్కించుకోవద్దని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, పరిమితిమైన వేగంలోనే వాహనాలు నడపాలని, హెల్మెంట్ తప్పక ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులున్నారు.



## మౌలిక వసతుల కల్పనకు కృషి

చీరాల, మేజర్‌న్యూస్: నిరాశ్రయులకు మౌలిక వసతులను కల్పించేందుకు మానవతా సేవా సంస్థ కృషి చేస్తుందని ఛైర్మన్ బండారుపల్లి హేమంత్‌కుమార్ అన్నారు. స్థానిక రైల్వే స్టేషన్ మరియు ఆర్‌టిసి బస్టాండ్, ఓవర్ బ్రిడ్జీ పరిసర



ప్రాంతాలలో జీవనం సాగిస్తున్న నిరాశ్రయులకు మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండారుపల్లి హేమంత్‌కుమార్ మాట్లాడుతూ దేహాన్ని చలి గాలి నుంచి, దోమల నుంచి కాపాడుకునేందుకు దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు ఎ నాగవీరభద్రాచారి, కన్వీనర్ బత్తుల బ్రహ్మారెడ్డి, కార్యవర్గ సభ్యులు పి శివాంజనేయప్రసాద్, ఆదిమూలం ప్రభాకర్‌రావు, కాకర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి చక్రపాణి కుటుంబ సభ్యులకు పరామర్శ



అద్దంకి, మేజర్ న్యూస్: మండలంలోని శంఖవర ప్పాడు గ్రామానికి చెందిన జ్యోతి చక్రపాణి కుటుంబ సభ్యులను వైఎస్ఆర్సిపి అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జ్ పానెం హనిమిరెడ్డి సోదరులు నరసింహారెడ్డి శనివారం వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నరసింహారెడ్డి వెంట వైకాపా నాయకులు బీవీ కృష్ణారెడ్డి, సర్పంచ్ భూపతి రాంబాబు, బిజ్జం అంజిరెడ్డి, స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## కోనేటి అనిల్ ఆధ్వర్యంలో సంక్రాంతి కానుక కిట్లు పంపిణీ



అద్దంకి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ యువ నాయ కులు కోనేటి అనిల్ ఆధ్వర్యంలో సంక్రాంతి కానుక కిట్లు పంపిణీ కార్యక్రమం శనివారం సాయంత్రం జరిగింది. స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు పట్టణంలోని 20వ వార్డులో 200 పేద కుటుంబాలకు సంక్రాంతి కానుకగా ఈ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోకల రాజేష్, అల్లం అంజయ్య, వెంకన్న, కొండయ్య, సాయి, వెంకట్రావు, దుర్గ, చిట్యాల హనుమ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్మా చట్టం ఉపసంవరించుకోవాలి

### - తాసిల్దార్‌కి వినతి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: అంగనవాడి డిమాండ్స్ మీద గత 33 రోజుల నుంచి సమ్మె చేస్తున్న సందర్భంగా శనివారం అంగన్వాడీల మీద ఉపయోగించిన ఎస్మా చట్టం ఉపసంవరించుకోవాలని కోరుతూ ప్రాజెక్టు యూనియన్ నాయకురాలు సిహెచ్ రఫియా సమ్మెను ఉద్దేశించి మాట్లాడారు. ముందుగా రాష్ట్ర వ్యాప్తంగా అంగనవాడి సమ్మెలో చనిపోయిన వారికి సంతాపం ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా చర్చలు అని ఐదుసార్లు పిలిసి విఫలం చేశారని, అంగన్వాడీలు అంటే ప్రభుత్వానికి అంత చులకనగా ఉందని వారన్నారు. సంక్రాంతి కానుక కుఎదురుచూస్తున్న మా అంగన్వాడీలకు నిరాశ ఎదురయిందని, ఏదైనా భయపడేది లేదని ప్రభుత్వం మొండిగా ఉంటే మేము కూడా మొండిగా ఉంటామని వారు హెచ్చరించారు. అనంతరం ఎస్మా చట్టాన్ని ఉపసంహరించుకోవాలని



తాసిల్దార్ నేలతోటి వాసుకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల అనురాధ, నారాయణమ్మ, పెద్దక్క, మమత, భాగ్యలక్ష్మి, అంకమ్మ, ప్రసన్న, విమలమ్మ, శైలజ, మంజుల, లక్ష్మీ, సుజాత, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రామ్ భూపాల్ రెడ్డి దంపతులకు అరుదైన అవకాశం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: దేశ రాజధాని న్యూఢిల్లీలో రిపబ్లిక్ డే దినోత్సవ సందర్భంగా జరిగే వేడుకలకు ప్రత్యేక ఆహ్వానితులుగా రావలసిందిగా కేంద్ర ప్రభుత్వం నుండి ఆహ్వానంతో పాటు రాను, పోను విమాన టిక్కెట్లు కూడా మెయిల్ ద్వారా పంపారు. ఢిల్లీలో సెవెన్ స్టార్ హోటల్ అశోక హోటల్‌లో ఐదు రోజులు వసతి ఏర్పాటు చేశారు. భారత ప్రధాన మంత్రి వారి "మన్ కీ బాత్ కార్యక్రమం" ద్వారా గుర్తించిన వందమంది విశిష్ట వ్యక్తులకు ఇటువంటి ఆహ్వానం అందింది. ఆంధ్రప్రదేశ్ నుండి ఆరుగురికి అవకాశం రాగా ప్రకాశం జిల్లా నుండి ఏకైక వ్యక్తిగా రామ్ భూపాల్ రెడ్డి ఆహ్వానం అందుకున్నారు. గత సంవత్సరం ఏప్రిల్ నెలలో కూడా ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన జాతీయ సదస్సుకు భారత ప్రధానమంత్రి ఆహ్వానం మేరకు ఢిల్లీ వెళ్లి రావడం అయినది. రెండు తెలుగు రాష్ట్రాల నుండి ఉపాధ్యాయ వర్గానికి చెందిన వారిలో ఆహ్వానం అందుకున్న ఏకైక వ్యక్తి రామ్ భూపాల్ రెడ్డి కావడం విశేషం. ఇటువంటి అరుదైన ఆహ్వానం పొందటం పట్ల అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## చిన వెలుగొండ రెడ్డికి టిడిపి నాయకులు ఘన నివాళి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధి లోని హనుమంతపురం పంచా యతీలో గల కొత్తపల్లి గ్రామంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి బాబాయి గారైన సాని కొమ్ము చిన్న వెలుగొండ రెడ్డి గత కొద్ది రోజులుగా అనారోగ్యముతో ఇబ్బందులు పడుతూ శనివారం మృతి చెందాడు. ఆయన మృతదేహానికి కుటుంబ సభ్యులైన సానికొమ్ము తిరుపతిరెడ్డి రజనీ దంపతులు, మండల తెలుగుదేశం నాయకులు గాయం రామిరెడ్డి, కందుల సుబ్బారెడ్డి, సానికొమ్ము బ్రహ్మారెడ్డి, గ్రామ తెలుగుదేశం కార్యకర్తలు నివాళులర్పించడం జరిగింది. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## జంకె వెంకట రెడ్డికే మార్కాపురం టికెట్ ఇవ్వాలి

### - వైసీపీ మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్

మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రజా మద్దతు ఉన్న జంకె వెంకట రెడ్డికే వైసిపి మార్కాపురం ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని వైసీపీ మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ సీఎం వైసీపీ పెద్దలకు విజ్ఞప్తి చేశారు. వైసీపీలో వర్గాలకతీతంగా అందరి మద్దతు ఉన్న నేత జంకె వెంకట రెడ్డి అని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పేర్కొన్నారు. జంకె వెంకట రెడ్డి సౌమ్యుడిగా వివాద రహితుడుగా పేరుగాం చారని ఆయనకు మార్కా పురం ఎమ్మెల్యే టికెట్ ఇస్తే ప్రజా మద్దతు పూర్తిస్థాయిలో లభిస్తుందని సయ్యద్ గౌస్ మోహిద్దిన్ పేర్కొన్నారు. జంకె వెంకట రెడ్డికి టికెట్ ఇస్తేనే వై నాట్ 175 ఆశయం నెరవేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా మద్దతు ఉన్న గెలుపు గుర్రానికే మార్కాపురం టికెట్ ఇవ్వాలని, అలాంటి గెలుపు గుర్రం జంకె వెంకట రెడ్డి అని ఆయన పేర్కొన్నారు. జంకె వెంకట రెడ్డికి పార్టీ టికెట్ ఇస్తే పార్టీ నేతలంతా ఐక్యంగా ఆయన గెలుపునకు తప్పకుండా కృషి చేస్తారని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ ఆశాభావం వ్యక్తం చేశారు.



## గ్రామీణ సీఐగా సత్యనారాయణ బాధ్యతలు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: నిమ్మగడ్డ సత్యనారాయణ గ్రామీణ సీఐగా శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామీణ ఎస్సైలు అయిన రమేష్, జనార్దన్ లు నూతనంగా బాధ్యతలను స్వీకరించిన సీఐ సత్యనారాయణకు పుష్ప గుచ్ఛం అంద జేసి స్వాగతం పలికారు. రెండు నెలల క్రితం రూరల్ సీఐగా ఉన్న మల్లిఖా ర్జునరావు బదిలీపై వెళ్లినప్పటి నుంచి ఖాళీగా ఉన్న రెండో పట్టణ సీఐ పోస్టు సత్య నారాయణ రాకతో భర్తీ అయ్యింది. నిమ్మగడ్డ సత్యనారాయణ గంలో ఒకటో పట్టణ సీఐగా, వేటపాలెం ఎస్సైగా విధులు నిర్వర్తించిన విషయం మనందరికీ విధితమే కధా.



## నేతాజి సేవా సమితి సేవలు అభినందనీయం

చీరాల, మేజర్ న్యూస్: పేదలకు నేతాజి సేవా సమితి అందిస్తున్న సేవలు అభినందనీయమని బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గౌరవ రమేష్‌బాబు కొనియాడాడు. స్థానిక చిన్నరథం సెంటర్‌లో శనివారం నేతాజి సుభాష్ చంద్ర బోస్ విగ్రహానికి నేతాజి సేవా సమితి ప్రతినిధులు పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షుడు చుం దూరు కృష్ణమూర్తి మాట్లా డుతూ నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతి సంద ర్భంగా ఈ నెల 21వ తేది అనగా ఆదివారం పేరాల టీవీవీఎస్ కళ్యాణ మండపంలో విద్యార్థులకు నేతాజి జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పోటీలో విజేతలైన విద్యార్థులకు 23వ తేది నేతాజి జయంతి సందర్భంగా నిర్వహించే సభలో బహుమతులు ప్రధానం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి పవని భానుచంద్రమూర్తి, అన్నంరాజు సుబ్బారావు, ఎన్‌జీవీ ప్రసాదరావు, మంకెన మణిబాబు, సంకా సత్యనారాయణ, సురేష్, కనపర్తి రామారావు, కెపి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## 33వ రోజు కొనసాగిన అంగన్వాడీల నిరవధిక సమ్మె

గిద్దలూరు, మేజర్‌న్యూస్: సమ్మెలో భాగంగా గిద్దలూరు తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా మానవహారం నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేయడం జరిగింది. అంగన్వాడీల సమస్యలు



పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న నిరవధిక సమ్మె 33వ రోజు కొనసాగింది సందర్భంగా అంగన్వాడీ యూనియన్ నాయకురాలు డి.స్వర్ణ, ఏ.మున్నా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చర్చలకని పిలిచి సమస్య పరిష్కరించకుండా బెదిరింపు ధరలకు దిగడం సరైనది కాదని అన్నారు. సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేస్తే సమ్మెను ఇంకా ఉదృతం చేస్తామని తెలిపారు. ఈ సమ్మెను ప్రజల మద్దతు కూడా కట్టే విధంగా ప్రతి గ్రామంలో సంతకాల సేకరణ ఈరోజునుండి ప్రారంభిస్తామని అన్నారు. నిరసన కార్యక్రమంలో సిఐటియు నాయకులు టీ.ఆవులయ్య, అంగన్వాడీ యూనియన్ నాయకులు విజయలక్ష్మి, వరలక్ష్మి, దేవమ్మ, లక్ష్మీదేవి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.





# అద్దంకి లో అఖండ మెజారిటీతో గెలిచి సీఎంకు గిఫ్ట్ గా ఇద్దాం

## - వైసిపి అద్దంకి నియోజవర్గ ఇన్చార్జి హనిమిరెడ్డి

పంగులూరు, మేజర్ న్యూస్: అద్దంకి నియోజకవర్గం లో వైసీపీని గెలిపించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి గిఫ్ట్ గా ఇద్దామని వైసిపి అద్దంకి నియోజకవర్గం ఇన్చార్జి ,పానెం హనిమిరెడ్డి కోరారు. పంగులూరు మండలంలోని ముప్పవరం గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన వైసీపీ ఆత్మీయ సమావేశ పరిచయ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నేను అద్దంకి నియోజకవర్గంలో అడుగుపెట్టినప్పటి నుండి ఇక్కడ ప్రజలు నన్ను ఎంతో ఆత్మీయంగా చూస్తున్నారని, నేను కూడా మా కుటుంబంలో ఎలా ఉంటానో మీతో కూడా అలాగే ఉంటానని, మీరు ఏ సమయంలో ఫోన్ చేసినా మాట్లాడుతానని, మీ సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాడుతానని అన్నారు. నియోజవర్గంలో వైసిపి పార్టీగా అందరం కలిసికట్టుగా ఉండి పనిచేయాలని, అద్దంకి నియోజకవర్గం లో వైసీపీని గెలిపించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి గిఫ్ట్ గా ఇద్దామని అన్నారు.

ఈ నియోజకవర్గంలో మునుపెన్నడూ లేనంతగా భారీ మెజారిటీతో గెలవాలని, ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి కూడా చెప్పానని హనిమిరెడ్డి అన్నారు. అంతకుముందు అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వై వి బద్రారెడ్డి, వైసీపీ అద్దంకి నియోజకవర్గం వైసిపి నియోజకవర్గ పరిశీలకులు మారం వెంకారెడ్డి, వైసీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బివి కృష్ణారెడ్డి ప్రసంగించారు. అనంతరం గ్రామాల వారీగా వైసిపి నాయకులు పిలిచి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు స్వయంపు హనుమంత రావు, బట్రాజు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ చక్రవరం జ్యోతిభాస్కరరాజు, ఎంపీపీ తేళ్ళ నాగమ్మ, వైసీపీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు పులికం కోటిరెడ్డి , వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పల్లపు రాము, వైసీపీ ప్రచారజిల్లా అధ్యక్షులు జంపాన్ రవిబాబు, వైసిపి నాయకులు పసుమర్తి సుధాకర్, మండల బీసీ సెల్ కన్వీనర్ చక్రవరం భాస్కర్ రాజు, సర్పంచ్ లసంగం మండల అధ్యక్షులు స్వయంపు సురేషు, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ సందిపాగు రవీంద్ర, ముప్పవరం సర్పంచ్ రౌతు సాంబశివరావు, వైయస్సార్ రైతు సంఘం మండల అధ్యక్షులు తోట రామాంజనేయులు, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు గొల్లపూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కంఠ భరితంగా సాగిన రెండవ రోజు క్రికెట్ పోటీలు

పొదిలి,మేజర్‌న్యూస్: స్థానిక విశ్వనాధపురం లోని జూనియర్ కాలేజి ఆవరణలో రాజన్న ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు రెండవ రోజు ఉత్కంఠ భరితంగా సాగాయి.రెండవ రోజు క్రికెట్ పోటీలను జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం గౌరవ అధ్యక్షులు బివి రెడ్డి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడాలని సూచించారు.క్రీడాకారులు గెలుపు,ఓటములను సమానంగా తీసుకోవాలని కోరారు.క్రీడాకారులను ప్రోహిస్తూ సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని ఇలాంటి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న రాజన్న ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ బీరం రాజమోహన్‌రెడ్డిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.రాజన్న చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ రాజమోహన్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించడం కోసమే తాము నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందన్నారు.అలాగే ఆదివారం ఎంతో మంది క్షతగాత్రుల ప్రాణాలను కాపాడేందుకు స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో రక్తదాన శిభిరం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.15వ తేదీన ప్రభుత్వ జూనియర్ కాలేజిలో సంక్రాతి పర్వదినాన్ని పురస్కరించుకొని మన సంస్కృతి,సంప్రదాయాలను కాపాడేందుకు మండల స్థాయిలోముగ్గుల పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండవ రోజు జరిగిన తొలి మ్యాచ్‌లో ఎస్ఎస్ లెవెన్స్,గుమ్మా లెవెన్స్ తలపడగా ఎస్ఎస్ లెవెల్స్ విజయం సాధించింది.అలాగే రామాపురంజట్టు ,బాలు లెవెన్స్ ఆడిన ఈ పోటీల్లో రామాపురం జట్టు విజయం సాధించింది,మూడవ మ్యాచ్ ఎంటి లెవెన్స్,బుల్లెట్ లెవెన్స్ మధ్య జరగగా ఎంటి లెవెన్స్ జట్టు విజయం సాధించింది.చివరిగా సూర్య లెవెన్స్,సందానీ లెవెన్స్ మధ్య జరిగిన పోటీల్లో సూర్య లెవెన్స్ విజయం సాధించారు.కార్యక్రమంలో పిటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# యాదవ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని డాక్టర్ బి.వి రంగారావు ఫంక్షన్ హాల్లో గిద్దలూరు నియోజకవర్గ యాదవ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంకు డాక్టర్ మొర్రి పిచ్చయ్య యాదవ్ అధ్యక్షత వహించారు. జ్యోతి ప్రజ్వలను మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య యాదవ్, ప్రిన్సిపాల్ నంద్యాల శ్రీనివాస్ యాదవ్ వెలిగించారు. నూతన క్యాలెండర్‌ను నియోజకవర్గ గౌరవాధ్యక్షులు డాక్టర్ బి.వి.రంగారావు యాదవ్ ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య యాదవ్, బేస్తవారిపేట జడ్పిటిసి బండ్లమూడి వెంకట రాజు యాదవ్, ప్రిన్సిపాల్ నంద్యాల శ్రీనివాసులు యాదవ్, రాష్ట్ర బీసీ జేఏసీ ఉపాధ్యక్షులు ఓ. వెంకటయ్య యాదవ్‌లు హాజరయ్యారు. నియోజకవర్గ అధ్యక్షులు చల్లా రవికాంత్ యాదవ్ మాట్లాడుతూ యాదవ్ ఉద్యోగులు ఐక్యమత్యంతో ఉండి పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయాలన్నారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ మొర్రి పిచ్చయ్య యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేసి ప్రోత్సహించాలన్నారు. గౌరవాధ్యక్షులు డాక్టర్ బి.వి రంగారావు మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ నిర్మాణం, అసోసియేషన్ బలోపేతం గురించి, భవిష్యత్ ప్రణాళికలు తెలియజేశారు. ప్రిన్సిపాల్ నంద్యాల శ్రీనివాసులు యాదవ్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు తన వంతు ఆర్థిక సహకారం ఉంటుందని తెలియజేశారు. ఓ. వెంకటయ్య యాదవ్ మాట్లాడుతూ యాదవ హాస్టల్ ఏర్పాటు చేయాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 6 మండలాల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు అసోసియేషన్ బలోపేతం గురించి తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ సమావేశంలో యాదవ ఉద్యోగులు తమ సామాజిక వర్గానికి ఆర్థిక చేయూత ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ గౌరవ సలహాదారులు చల్లా. వెంకటేశ్వర్లు యాదవ్, గోపాలకృష్ణ యాదవ్, ఉపాధ్యక్షులు చక్రపాణి యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆవుల రాజు యాదవ్, ట్రెజరర్ పోలయ్య యాదవ్, గిద్దలూరు మండల గౌరవాధ్యక్షులు నంద్యాల ఈశ్వరయ్య యాదవ్, అధ్యక్షులు రమణయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి బి.చంద్రశేఖర్ యాదవ్, రాచర్ల మండల గౌరవాధ్యక్షులు కటారి బాల గురవయ్య యాదవ్, ట్రెజరర్ వలసాని శ్రీనివాస్ యాదవ్, కొమరోలు మండల సెక్రటరీ బొర్రా.రాజశేఖర్ యాదవ్, బెస్తవారిపేట మండల అధ్యక్షులు చిన్నయ్య యాదవ్, సెక్రెటరీ నాగేశ్వరరావు యాదవ్, కంభం మండల అధ్యక్షులు మొర్రి వెంకట కృష్ణ యాదవ్ , సభ్యులు గొల్ల శ్రీనివాస్ యాదవ్, మోడీ పిచ్చయ్య యాదవ్, బట్టపోతుల ఓబులేష్ యాదవ్, ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ వెంకట్ యాదవ్, జంగాల బాలయ్య యాదవ్, నియోజకవర్గంలోని యాదవ ఉపాధ్యాయ, వివిధ శాఖల ఉద్యోగులు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



# దొడ్డిచింతలలో చీరలు పంపిణి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొడ్డిచింతల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి చీరల పంపిణీ కార్యక్రమం దొడ్డి చింతల సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పటి నుంచి పేద ప్రజల పక్షపాతి కిలో రెండు రూపాయలకే బియ్యం పంపిణీ దాత మధ్యతరగతి వారికి రాజకీయం నేర్పిన భగీదరుడు స్థాపించిన పార్టీకి పూర్వం వైభవం వస్తుందని ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ గెలుపునకు పాటుపడాలని అలాగే మన ఉగ్ర నరసింహారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుమ్మ నాగూరు, ఐటిడిపి నాయకులు కొరుబాబు వెలుగొండయ్య, తాళ్లూరి గురవయ్య, సామ్రాజ్యం పాల్గొన్నారు.



# ఎమ్మెస్ స్పోర్ట్స్ కరాటే స్వే మార్షల్ ఆర్ట్ స్కూల్ విజయోత్సవ ర్యాలీ

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఇటీవల రాజస్థాన్లోని జైపూర్ నగరంలో జరిగిన 2023-2024కు సంబంధించిన 24వ స్వే మార్షల్ ఆర్ట్స్ నేషనల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరపున మార్కాపురం విద్యార్థులు 8 గోల్డ్ సాధించినందుకు, లోగడ జరిగిన సౌజోన్ 2023 కరాటే ఛాంపియన్షిప్ గోల్డ్ మెడల్స్ అంతకు ముందు 2022లో జరిగిన ఢిల్లీ కియో కరాటే నేషనల్ గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు అందరికీ పట్టణంలోని ఎమ్మెస్ కరాటే స్కూల్ వారు వారి విజయోత్స ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి విద్యార్థుల పేరెంట్స్, విద్యార్థులు కరాటే మాస్టర్లు మారం రెడ్డి శ్రీనివాసరెడ్డి తోట ప్రసాదు ఈ ర్యాలీలో పాల్గొని మార్కాపురంలోని పురవీధుల్లో వారికి ఊరేగింపు చేసి సన్మానం చేశారు. నాలుగు మండపాల్లో మార్కాపురం ప్రజలు వారి ప్రదర్శన తిలకించారు. హౌరా అనిపించే ప్రదర్శన చేశారు ప్రజలు కూడా చప్పట్లు వాళ్ళని ప్రోత్సహించారు నేషనల్ లోమెడల్స్ రావటం వల్ల పలువురు ప్రజలు, విద్యార్థుల పేరెంట్స్, ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. పట్టణ ప్రజలు విద్యార్థులు పేరెంట్స్ వారిని అభినందించారు. ఈ ర్యాలీ మార్కాపురం పట్టణంలో రెండు గంటలసేపు జరిగినది. స్వే మార్షల్ ఆర్ట్స్‌లో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు షేక్ హుస్సేన్ బాషా, షేక్ యాసీన్ బాషా, షేక్ జోయాసిద్ధికి, షేక్ ముస్కాన్, షేక్ షాకిల్, జేకే ఎస్‌సి భార్గవ్, పిఎస్‌వి శివ, ఎస్.జశ్వంత్ రెడ్డి గోల్డ్ మెడల్‌ను ఇమ్మడి తేజస్ 2023-2024 కియో ఢిల్లీ నేషనల్ బ్రౌన్ మెడల్ సాధించిన విద్యార్థి, విద్యార్థులకు తిరమలశెట్టి వీరయ్య జనసేన జిల్లా నాయకులు పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు.





# అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని ఆర్.కొత్తపల్లి వద్ద అక్రమంగా మద్యం తరలిస్తుండగా బేస్తవారిపేట ఎస్సై నరసింహారావు ఓ వ్యక్తిని శనివారం పట్టుకున్నారు. అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి వద్ద 55(180ఎం.ఎల్) మద్యం బాటిళ్లు, 12 బీర్లు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై నరసింహారావు వెల్లడించారు. అక్రమంగా మద్యం తరలించిన లేదా అమ్మిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ నరసింహారావు మండల ప్రజలను హెచ్చరించారు.



## ప్రకాశం సిబ్బందికి నూతన వస్త్రాలు అందజేత

కందుకూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ లో శనివారం యాజమాన్యం, సిబ్బంది తరతమ బేధాలు మరచి కొలహాలంగా సంక్రాంతి పండుగ వాతావరణం ఆస్వాదించారు. యాజమాన్యం ముందస్తు ప్రణాళిక తో తెప్పించిన నూతన వస్త్రాలను కరెస్పాండంట్ కంచర్ల రామయ్య



కుటుంబం చేతుల మీదుగా అందచేశారు. సిబ్బందిని కుటుంబ సభ్యులుగా భావించి ప్రతి ఏటా బట్టలను పంపిణీ చేయడం ఆనవాయితీగా తుచ తప్పకుండా పాటిస్తున్నారు రామయ్య. అనంతరం సిబ్బందికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ రవి కుమార్ ప్రసంగిస్తూ, నూతన వస్త్రాల పంపిణీతో పాటు, ఆరోగ్య అవసరాల దృష్ట్యా సిబ్బందికి ఉచిత హెల్త్ ఇన్సూరెన్స్ ను అమాలు చెయ్యడం ఎన్నో సంవత్సరాలుగా దానిని ఉచితంగా పునరుద్ధన చేయడం, సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని యాజమాన్యం భరించడం, ఇలా యెన్నో సంక్షేమ కార్యక్రమాలను సిబ్బంది కోసం చేయటం రామయ్య ఉన్నత వ్యక్తిత్వానికి నిదర్శనం అని కొనియాడారు. సంక్షేమ కార్యక్రమాలతో పాటు వ్యక్తిగత అవసరాల దృష్ట్యా కుటుంబ సభ్యునిగా తోడుగా ఉంటే రామయ్య దగ్గర పని చేయటం ఒక వరం లా భావించడం ఆయన మంచి మనసుకి తార్కాణం. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ రవి కుమార్, వైస్ ప్రిన్సిపాల్ వరపర్ల హరిబాబు, జి.ప్రసాద్,ఏ.ఓ డి.కొండల రావు మరియు కళాశాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజలందరికి సంక్రాతి శుభాకాంక్షలు

**- రామనబోయిన**



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ ప్రజలకు వైసీపి నాయకులు, ఒకటవ వార్డు కౌన్సిలర్ రామనబోయిన ప్రశాంతి శ్రీనివాస్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. భోగి భోగ భాగ్యాలను, సంక్రాంతి సుఖ సంతోషాలను, కనుమ కమణీయమైన అనుభూతులను అందించాలని అవి మీ జీవితాల్లో వెల్లి విరియాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ పండుగను కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల నడుమ జరుపు కోవాలని ఆకాంక్షించారు.

## క్రీడలతో నైపుణ్యాభివృద్ధి సాధ్యం



దొనకొండ, మేజర్‌న్యూస్: క్రీడలు విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచుతాయని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు నాగులపాటి శివ కోటేశ్వరరావు అన్నారు దొనకొండలోని ఓబ్బాపురం తెలుగుదేశం పార్టీ యూత్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటల వలన క్రీడాకారుల్లో ఉత్సాహంతో పాటు ఆడే విధానం తెలుస్తుంది అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కబడ్డీ పోటీల్లో పాల్గొని కొంతమంది ఉన్నత స్థానంలో నిలుచున్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ.516లు, ద్వితీయ బహుమతిగా రూ.416లు, తృతీయ బహుమతిగా రూ.316లు అందించనున్నారు.



# టీడీపీ హయాంలోనే బీసీ ఎస్టీల సంక్షేమం: ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం హయాంలోనే బీసీ ఎస్టీల సంక్షేమం సాధ్యమని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ప్రజలకు వివరించారు. బాబు ష్యూరిటీ భవిష్య త్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగం గా గిద్దలూరు మండలం, కొంగలవీడు గ్రామంలో పర్యటించిన అశోక్ రెడ్డి ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి టీడీపీ జనసేనల ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు మహిళలకు వివరించారు. అనంతరం గ్రామ సభలో వారు మాట్లాడుతూ అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనార్టీ, వెనుకబడిన వర్గాలను దోచుకుంటూ అరాచక పాలన చేస్తున్నాడని, అన్నీ వర్గాల సంక్షేమం టీడీపీ జనసేనలతోనే సాధ్యమని రాబోయే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ చంద్రబాబుకి మద్దతుగా నిలిచి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ బుడత మధుసూదన్ యాదవ్, కొంగలవీడు సర్పంచ్ పందన బోయిన లక్ష్మీ ప్రసన్న, భూపాల్ యాదవ్, పవన్ రెడ్డి, జి.యం.వలి, స్వామిరంగారెడ్డి, రఘునాథరెడ్డి, విష్ణువర్ధన్ యాదవ్, పాశం లక్ష్మమ్మ, రాముడు, రమేష్, పిచ్చయ్య, బాల కృష్ణ, వంశీరెడ్డి, సుంకన్న వెంకటయ్య, సుబ్బారాయుడు, నాగూర్ శేఖర్, పట్టణ అధ్యక్షులు సయ్యద్ షానేష వలి, బిల్లా రమేష్ యాదవ్, ముండ్లపాడు మాజీ సర్పంచ్ శేషగిరి, చిలకల రమణ, బాబాయ్ ప్రభాకర్, పందిటీ రజని బాబు, గుర్రం డానియేలు, ఇజ్రాయిల్, చిన్న, జానీ, చంటి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉభయ దేవాలయాలు దర్శించుకున్న తాటిపర్తి చంద్రశేఖర్

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయనున్న తాటిపర్తి చంద్రశేఖర్ శనివారం వైయస్సార్ పార్టీ కాంగ్రెస్ కార్యకర్తల సమూహంతో అధిక సంఖ్యలో వాహనాలతోకార్యకర్తలంతా చంద్రశేఖర్ వెన్నంటి త్రిపురాంతకం లోని ఉభయ దేవాలయాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక



వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు ఆంజనేయ రెడ్డి మండల పార్టీ కన్వీనర్ పోలి రెడ్డి ఉపాధ్యక్షులు ఎల్లారెడ్డిమండల జడ్పిటిసి సభ్యులు జాన్ పాల్ జాన్ పాల్ గ్రామపంచాయతీ సర్పంచ్ వెంకటలక్ష్మి తదితరులు చంద్రశేఖర్ వెంట శ్రీ పార్వతి సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు నారాయణ శర్మ చంద్రశేఖర్ కు ఘనంగా స్వాగతం పలికి వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు చంద్రశేఖర్‌కు వేద పండితులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు



దేవస్థానం ఆచార వ్యవహారాలతో పాటు శేష వస్త్రాలు అందజేశారు. అక్కడినుండి కదంబ వనవాసిని చితగ్నికుండ వాసిని శ్రీ మత్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారిని దర్శించుకున్నారు. వేద పండితులైన ఆలయ ప్రధాన అర్చకులు ముందుగా అమ్మవారికి ఉత్తరభాగాన ఉన్న చిన్న మస్తా దేవి అమ్మవారిని దర్శించుకుని అనంతరం శ్రీమద్ బాలా త్రిపుర సుందరి అమ్మవారి వద్ద గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. అనంతరం పేద పండితులైన ఆలయ ప్రధాన అర్చకులు ప్రసాద్ స్వామి ఆశీర్వదించారు. ఆలయ ఆచారం ప్రకారం శేష వస్త్రాలను బహుకరించారు. వీరి వెంట స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పాపారావు ఎస్సై సుదర్శన్, ఏఎస్ఐ భాస్కర్ రెడ్డి తమ పోలీస్ సిబ్బందితో భద్రత ఏర్పాట్లు నిర్వహించారు. వీరి వెంట నియోజకవర్గంలోని దోర్నాల, పెద్దారవీడు, ఎర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఉభయ దేవాలయాలకు వచ్చారు. వీరికి దేవస్థానం మాజీ చైర్మన్ పబ్బిశెట్టి పద్మజ మల్లికార్జునరావు, సొసైటీ ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి, పలు గ్రామాల్లోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఎర్రగొండపాలెం వరకు వీరంతా అభ్యర్థి చంద్రశేఖర రావు అనుసరించి వెళ్లారు.

## ప్రభుత్వ వైద్యశాల మరమ్మత్తు పనులు పరిశీలన



కనిగిరి, మేజర్‌న్యూస్: వైద్య రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం కనిగిరి ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్యశాలలో జరుగుతున్న వైద్యశాల మరమ్మత్తుల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ రోగులకు నాణ్యమైన వైద్యం ఉచితంగా అందించే ప్రభుత్వ వైద్యశాల స్లాబ్, వైద్యశాల మరమ్మత్తులకు గురికాగా కనిగిరి ప్రభుత్వ వైద్యశాల మరమ్మతుల కోసం ప్రభుత్వం 32లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మరమ్మత్తుల నిర్మాణ పనులు నాణ్యత లోపం లేకుండా త్వరిత గతిని పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు .డయాలసిస్ సెంటర్ కనిగిరి పట్టణ పరిసర ప్రాంత కిడ్నీ బాధితులకు వరంగా మారిందనీ అన్నారు.ప్రభుత్వ వైద్యశాలలో గత కొన్ని సంవత్సరాలు నుండి మత్తు డాక్టర్ లేని కారణంగా ఆపరేషన్స్ చేయలేక పోయారు. ప్రస్తుతము వైద్యశాల నందు మత్తు డాక్టర్ ఉన్నందు వలన ఆపరేషన్స్ సక్రమంగా చేసి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్స్ కు చూచుంచారు. ప్రభుత్వ వైద్యశాలలో పనిసేస్తున్న పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు వైద్యశాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైద్యశాల సూపరింటెండెంట్ అబ్దుల్ కలాం, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బొట్టు శ్రీనివాసులు, రసూల్, అరుణోధర్, వైద్యశాల వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్య పరీక్షలు, కళ్ళద్దాలు పంపిణీ

కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో శనివారం ఐ క్యాంప్ రివ్యూ జరిగింది. జననీ చారిటబుల్ ట్రస్ట్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు శంకర కంటి ఆసుపత్రి సహకారంతో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో శంకర కంటి



ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సోనాలి బెహ్రా, డాక్టర్ సుభాష్, డాక్టర్ సుధీర్, డాక్టర్ చిన్మయిలు వృద్ధులకు కంటి వైద్య పరీక్షలు చేశారు. గత డిసెంబరు 10వ తేదీ నుంచి 13వ తేదీ వరకు కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారిలో 108 మంది ఈ రివ్యూలో పాల్గొన్నారు. కంటి వైద్య పరీక్షలు అనంతరం కంటి అద్దాలు పంపిణీ చేశారు.

# వైభవంగా తిరుమంజన సేవ

## ప్రత్యేక పూజల్లో శిద్ధా కుటుంబ సభ్యులు





చీమకుర్తి, మేజర్‌న్యూస్: కాండూరివారి అగ్రహారంలో వేంచేసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతుల ఆధ్వర్యంలో ధనుర్మాస మహోత్సవ తిరుమంజనం సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. డిసెంబర్ 17 నుండి జనవరి 15 వరకు నిర్వహిస్తున్న ధనుర్మాస మహోత్సవ శ్రీ గోదాదేవి తిరుప్పావై వ్రత మహోత్సహం సందర్భంగా శనివారం స్వామి వారికి కైంకర్య పోషకులు మాజీమంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి దంపతులు, టీటీడీ బోర్డు సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ దంపతులు ఆధ్వర్యంలో స్వామి వారికి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్థపన తిరుమంజన సేవ, ప్రత్యేక పూల అలంకారాలు, శ్రీ గోదాదేవి వ్రత మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు, వంశపారంపర్య ధర్మకర్తలు కాండురి రవి రామానుజాచార్యులు, సాయికుమార్ శిద్దా రాఘవరావు దంపతులను పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆలయ జీర్ణోద్ధరణ ప్రధాన కైంకర్య పోషకులు శిద్దా హైమావతి, శిద్దా వెంకటేశ్వరావు దంపతులు, శిద్దా హనుమంతరావు దంపతులు, శిద్దా సూర్య ప్రకాశరావు దంపతులు, కుటుంబ సభ్యులు స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. కోట బాలకృష్ణరావు, కొనిజేటి వెంకట సుబ్బారావు దంపతులు, పబ్బిశెట్టి శ్రీనివాసరావు దంపతులు సహాయ సహకారం అందించారు. ఆలయ అర్చకులు రమేష్ ఆచార్యులు, సతీష్ ఆచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

# ప్రకాశం జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ మలికగర్గ్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో నూతన క్రాంతులను, సంతోషాలను నింపాలని జిల్లా ఎస్పీ మలిక గర్గ్ ఆకాంక్షించారు. భోగి భోగభాగ్యాలను, సంక్రాంతి సుఖసంతోషాలను, కనుమ కమ్మని కనువిందులను అందిం చాలని, సంక్రాంతి పండుగను సుహృద్భావ వాతావరణంలో తెలుగు సంస్కృతి సాంప్రదాయాల మేల వింపుతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల నడుమ జరుపుకోవాలన్నారు. ఈ సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో నూతన క్రాంతులను, సంతోషాలను నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

# రాష్ట్రంలో టిడిపి అభ్యర్థుల విజయం నల్లేరుపై నడక: వేగేశన





బాపట్ల రూరల్ మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం మీ మాటే - నా బాట, భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమం లో భాగంగా నిన్న బాపట్ల మండలం నందిరాజు తోట గ్రామం మరియు పిట్లవానిపాలెం మండలం కోమలి, రెడ్డిపాలెం గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి వెళ్లి తెలుగుదేశంపార్టీ విధి విధానాలు వివరిస్తూ మహిళలకు చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురించి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు. అనంతరం భవిష్యత్ కు గ్యారంటీ పత్రాలలో వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి భవిష్యత్తు గ్యారెంటీ సంక్షేమ పథకాలు గురుంచి వివరించిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు చీకటి రోజుల నుండి వెలుగు కాంతి లోకి రావాలంటే రాష్ట్రంలో చంద్రబాబు సీఎం అవ్వాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయం నల్లేరు పై నడక అని అన్నారు. తెలుగుదేశం పార్టీని గెలిపించుకొని ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చుకోవాలని అన్నారు.రాష్ట్రంలో పేదలు నిరుపేదలుగా, యువత నిరుద్యోగులుగా మారారని అన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పూర్ టూ రిచ్ పథకం ద్వారా రాష్ట్ర ప్రజల పేదరిక నిర్మూలన చేసేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రాగానే తల్లికి వందనం పథకంతో ఏడాదికి 15 వేల రూపాయలు తల్లి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేయుచున్నానని తనని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నవరత్నాల పేరుతో నవమోసాలకు పాల్పడుతున్న జగన్ రెడ్డి

## మోసకారి సంక్షేమంతో ప్రజలకు వంచన

## అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్



బల్లికురవ, మేజర్‌న్యూస్: జొన్నతాళి క్యాంపు కార్యాలయంలో బల్లికురవ మండలం కొండాయ పాలెం గ్రామం, అద్దంకి మండలం తిమ్మాయ పాలెం గ్రామాల బూత్ ఏజెంట్‌లు, పేజి నేస్తం సభ్యులతో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ నమోదు పూర్తి, ఓటరు జాబితా పట్ల అప్రమత్తత,ఇంటింటికి వెళ్లి మినీ మేనిఫేస్టో పథకాలను వివరించేలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని నేతలకు సూచించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ జగన్‌రెడ్డి అమలు చేస్తున్నది మోసకారీ సంక్షేమమేనని నవరత్నాల పేరుతో నవమోసాలకు పాల్పడుతున్నాడని, గతంలో చంద్రబాబు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అమలుచేసిన 130కి పైగా సంక్షేమపథకాల్ని జగన్ రెడ్డి రద్దుచేశాడు.విదేశీ విద్య, పెళ్లి కానుక, చంద్రన్న బీమా,స్టడీ సర్కిళ్ల వంటి అనేక కార్యక్రమాలు రద్దు చేసి దమనకాండ సాగిస్తున్నారని అన్నారు. జగన్ రెడ్డి మోసకారీ సంక్షేమంతో పేదల్ని మరింత పేదలుగా మార్చాడు. చంద్రబాబు ఎస్సీ,ఎస్టీ,బీసీ యువతకు స్వయం ఉపాధి రుణాలు అందించి వారి కాళ్లపై వారు నిలబడేలా చేస్తే, జగన్ రెడ్డి ఇన్నేళ్లలో ఒక్క వర్గంలో ఒక్క యువకుడికి కూడా రూపాయి ఇవ్వలేదన్నారు. అమ్మఒడి పేరుతో తల్లులకు ఏటా రూ.13వేలు ఇస్తున్న జగన్ రెడ్డి, నాన్నబుడ్డి కింద ఏటా రూ.75వేలు కొట్టేస్తున్నాడని, రాష్ట్రంలోని కొద్ది మంది డ్రైవర్లకు ఏటా రూ.10వేలు ఇస్తూ, వారినుంచి వివిధ ట్యాక్సులు, పెట్రోల్ డీజిల్ ధరల రూపంలో ఏటా లక్షకు పైగా లాగుతున్నాడు. చంద్రబాబు తన పాలనలో వివిధ వర్గాల యువతకు ఇన్నోవా కార్లు ఇచ్చి వారిని యజమానుల్ని చేశాడు. జగన్ రెడ్డి బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించింది నిజం కాదా? స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీనవర్గాలకు 16వేలకు పైగా పదవులు దూరం చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. అన్ని కులాలు, మతాలు, ప్రాంతాల్ని టీడీపీ సమానంగా ఆదరిస్తుంది. దళితుల్ని చంపి డోర్ డెలివరి చేసిన ఎమ్మెల్సీని సీఎం తన పక్కన కూర్చో పెట్టుకోవటం సిగ్గుచేటు.ఎస్సీ,ఎస్టీలంటే జగన్ నీచంగా చూస్తున్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీలు అంటే జగన్ రెడ్డికి చిన్నచూపు, వారు సంతోషంగా ఉండటం, సమాజంలో పైకిరావడం జగన్‌కు ఇష్టం లేదు. కోడికత్తి డ్రామాలాడి అమాయకుడైన దళిత యువకుడిని ఐదేళ్లకు పైగా జైల్లోనే మగ్గబెట్టాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. తన రంగుల పిచ్చితో జగన్‌రెడ్డి పేదల్ని గూడులేని వారిగా మార్చి రోడ్లపాలు చేశాడు.చంద్రబాబు పేదలకోసం కట్టించిన టిడ్కో ఇళ్లకు వైసీపీ రంగులేసి,వాటిని సకాలంలో వారికి ఇవ్వకుండా వేధించడం నిజంకాదా? అని అన్నారు.సర్వేరాళ్లు, పట్టాదార్ పాసు పుస్తకాలపై జగన్ తన బొమ్మలు వేసుకోవడం ఏంటని ప్రశ్నించారు ఆ భూములు ఆయనేమైనా రైతులకు ఇచ్చాడా కొన్ని సంవత్సరాల పాటు వస్తున్న ఆనవాయితీని మంట గలిపాడని తెలిపారు. అందరి భవిష్యత్తు కోసం వైసీపిని ఇంటికి సాగనంపి రాష్ట్రానికి, తెలుగుదేశం జనసేన పార్టీల స్వర్ణయుగం తీసుకు వద్దామని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు.

# భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలి

## – ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా ప్రజలందరికి, తన అభిమానులు, కార్య కర్తలు, నాయకులలకు, ఆత్మీయులందరికి సంక్రాంతి శుభాకాంక్షలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే బాలినేని మాట్లాడుతూ తెలుగు వారు జరుపుకొనే పండుగల్లో ఇది పెద్ద పండుగ అని అన్నారు. అందరు సంతోషం గా పండుగ జరుపుకోవాలని కోరారు. భోగి, సంక్రాతి, కనుమ, పండుగలని కుటుంబ సమేతంగా అనందోత్సవాలమధ్య కలసి మెలసి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. అందరికి భగవంతుని ఆశీస్సులు ఎల్ల వేళలా ఉండాలని ప్రార్దిస్తున్నట్లు తెలిపారు. అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, కర్షకు లకు, కార్మికులలకు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలవారికి, పాత్రికేయ మిత్రులకి, అందరికి పేరు పేరున సంక్రాతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు : దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజలందరికి ఒంగోలు మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. జిల్లా ప్రజలందరూ, సుఖసంతోషాలతో, పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో అన్ని వర్గాలకు చెందిన ప్రజలందరూ బాగుండాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నాను అని తెలియజేసారు.

# భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు : నూకసాని



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భోగ భాగ్యాలనిచ్చే భోగి పండుగను, సరదాలు తెచ్చే సంక్రాంతిని మరియు కమ్మని కనుమ పండుగలను బంధు మిత్రులతో ఆనందంగా జరుపుకోవాలని, ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.



# నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్: ముస్లిం రచయితల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2024 క్యాలెండర్‌ను ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి రాం నగర్‌లోని వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ప్రకృతిని ఆరాధించాలంటూ, ప్రకృతిని కాపాడుకోవాలని నినాదంతో క్యాలెండర్‌ను ముద్రించిన ముస్లిం రచయితల సంఘం అధ్యక్షుడు షేక్ మహబూబ్ జాన్‌ను ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి అభినందించారు.

ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు, బెల్లం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 14న శ్రీగిరి నిలయునికి చంద్ర ప్రభ వాహన సేవ

### - పొన్నూరు వేంకట శ్రీనివాసులుచే ఆధ్యాత్మిక ప్రసంగం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ధనుర్మాస ప్రత్యేక కార్యక్రమాలను ఈ నెల 14 నుండి 16 వ తేదీ వరకు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారావు, కార్య నిర్వహణ ధర్మకర్త సీ వి రామకృష్ణారావు, ధర్మకర్తల మండలి ప్రతినిధులు వెల్లడించారు. 14 వ తేదీ ఆదివారం ఉదయం శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి తోమాల సేవ.. సహస్ర నామార్చన నిర్వహిస్తారు. సాయంత్రం 6.30లకు శ్రీవారికి చంద్ర ప్రభ వాహన సేవ జరుగుతుంది. పొన్నూరు వేంకట శ్రీనివాసులు ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని శ్రీగిరి ఆలయ నిర్వాహకులు కోరారు.

## ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు: జడ్పిటీసి దద్దాల

కనిగిరి, మేజర్‌న్యూస్: తెలుగు ప్రజలు అందరూ అత్యంత ఆనందంగా జరుపుకునే అతి ముఖ్యమైన పెద్ద పండుగ సంక్రాంతి అని, ఆ పండుగను కనిగిరి నియోజకవర్గ ప్రజలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనందొత్సాహాలతో జరుపుకోవాలని హనుమంతునిపాడు జడ్పిటిసి సభ్యులు దద్దాల నారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దద్దాల నారాయణఆకాంక్షించారు. ఈ పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు తీసుకురావాలనీ, ప్రతి ఇంట్లో భోగభాగ్యాలు, సుఖశాంతులు, ఆయురారోగ్యాలు నిండాలనీ, ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ఎక్కడ ఉన్నా సంక్రాంతిని ఘనంగా, సంతోషంగా జరుపుకోవాలనీ, పిల్లల కేరింతలతో, పిండి వంటల ఘుమఘుమలతో, గంగిరెద్దుల విన్యాసాలతో, ఆటపాటలతో పండుగ వేళ సంతోషంగా గడపాలని కోరుకుంటూ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మాగుంటకు ఆయోధ్య అక్షింతలు అందజేత



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో ఈనెల 22వ తేదీ అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా విహెచ్‌పి ఆద్వర్యంలో వాడ వాడలా అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను పంపిణీ చేస్తున్న సందర్భంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డికి స్వామి వారి అక్షింతలు, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఆయోధ్యలో రాముని ప్రాణప్రతిష్ట విగ్రహావిష్కరణ సందర్భంగా ఆహ్వానించారు.



# కోడి కత్తి శీను కేసులో జగన్ కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పాలి





**కోడి కత్తి కేసుపై జగన్‌తో కుమ్మక్కైన ప్రతిపక్షాలు**

**దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్, శ్రీను తల్లికి ఆర్థిక సహాయం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : దళితుల మేనమామ జగన్ కోడి కత్తి శీను కేసులో కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు డిమాండ్ చేశారు. కోడి కత్తి శీను దళితుడు కాబట్టే ప్రతి పక్షాలు పెదవిప్పకుండ జగన్‌తో కుమ్మక్కయా రన్నారు. 2018 నవంబర్ 25 నుండి సుమారు 5 సంవత్సరాల రెండు నెలల 18 రోజులగ జగన్ పుణ్యాన జైలులో ఉన్న జనపల్లి శ్రీనివాస్ ను జైలు నుంచి విడుదల చెయ్యాలన్నారు. ఈ కేసు విచారిస్తున్న ఎన్ఐఏ కోర్టు కూడా ఈ కేసులో కుట్రకోణం లేదని తెలిపిందన్నారు. కోడి కత్తి శీను తల్లి సావిత్రమ్మ తన కొడుకుని జైలులోనే చంపడానికి కుట్ర చేస్తున్నారని కన్నీటి పర్యంతం అయ్యారు. ఒంగోలు ప్రెస్ క్లబ్‌లో కోడి కత్తి శీను ఘటన జరిగినప్పటి నుండి జరిగిన పరిణామాలపై హై కోర్టు న్యాయ వాదులు సలీమ్ పిచ్చుక శ్రీనివాస్ లు సుదీర్ఘంగ జగన్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై వివరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు చప్పిడి వెంగల రావు, కేవిపిస్ రఘురామ్, ఎమ్మార్పీఎస్ జంగ్రా జూపల్లి ఆంజనేయులు, మాల మహానాడు దార అంజయ్య, తానికొండ ఆనంద్ గంటా సుబ్బా రావు, గద్దల శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

**కోడి కత్తి శ్రీను తల్లికి ఆర్థిక సహాయం....**

కోడి కత్తి శీను తల్లికి 50 వేల రూపాయల ఆర్థిక సాయం దళిత నేత నేలం నాగేంద్రరావు గత నెల 30వ తేదీన విజయవాడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన కోడి కత్తి శీను కేసు కార్యక్రమంలో దళిత నేత నీలం నాగేంద్ర రావు శీను తల్లి సావిత్రమ్మకు 25 వేల రూపాయలు ఆర్థిక సాయం. శనివారం ప్రెస్ క్లబ్‌లో జరిగిన కోడి కత్తి శీను కేసులో రూ 15 వేల రూపాయలు శీను తల్లి సావిత్రమ్మకు, న్యాయ వాదులకు పదివేల రూపాయలు దళిత నేత నీలం నాగేంద్రరావు అందించారు.

## తెప్పోత్సవ కర పత్రాలు ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : శనివారం సాయంత్రం స్థానిక శ్రీ ప్రసన్న చెన్నకేశవ దేవస్థాన కళ్యాణ మండపంలో కనుమ పండుగ సందర్భంగా 16వ తేదీన రంగారాయుడు చెరువులో జరుగునున్న స్వామివారి తెప్పోత్సవ కార్యక్రమ వివరాల కరపత్రికను ఒంగోలు నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ వేమూరి.సూర్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థాన వార్షిక కార్యక్రమాలను ఎంతో ప్రతిష్టాత్మ కంగా జరుపుతున్న పాలక మండలి ఆయన అభినందించారు. ఈ సందర్భంగా దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈదుపల్లి గురునాధరావు, కార్యనిర్వహణాధికారి డి. రజనికుమారి మాట్లాడుతూ 14వ తేదీ ఆదివారం సాయంత్రం శ్రీ గోదాదేవి అమ్మవారి భోగి కళ్యాణం, 16వ తేదీ మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి శ్రీ రమా వసుంధర సమేత సత్యనారాయణ స్వామి వార్ల పారువేట నగరోత్సవం జరుగుతుందని అనంతరం 7 గంటలకు రంగారావు చెరువులో తెప్పోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా కనుల పండువగా జరుగు నుందని ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర ప్రముఖులు పాల్గొంటారని కావున అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు కుర్రా ప్రసాద్ బాబు, పుచ్చకాయల గోవర్ధనరెడ్డి, ఈమని మదన్ మోహన, నెమ్మాని హరిప్రియాదేవి సూపర్ బజార్ డైరెక్టర్ వల్లెపు మురళి, దేవస్థాన అర్చక స్వాములు రమనాధాచార్యులు, శంకరమంచి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## 33వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె

### - మా రక్షణ కల్పించాలని పోలీసులకు వినతి

ఒంగోలు,మేజర్‌న్యూస్: అంగన్వాడీల సమ్మె 33 రోజుకు చేరింది. శనివారం సమ్మెను ఎల్ఐసి నాయకులు పారా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ దీక్షలకు టంగుటూరు ప్రాజెక్టు కార్యకర్తలు హాజరైనారు పారా శ్రీనివాస రావు మాట్లాడుతూ అంగన్వాడీలు న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయమంటే ప్రభుత్వం చర్చల పేరుతోటి తెలిసి ఏమి పురోగతి లేకుండా పాత పద్ధతిలోనే మాట్లాడడం కరెక్ట్ కాదని ప్రభుత్వం వెంటనే వాళ్ళ సమస్యలు పరిష్కరించాలని పరిష్కరించే వరకు ఎల్ఐసి యూనియన్ మద్దతు తెలియజేస్తున్నది అన్నారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి, అంగన్వాడీ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎం. రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించకుండా చర్చల పేరుతోటి అదేపదే తిప్పుతూ అవమానాలు పాలు చేస్తుందన్నారు. జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమంలో భాగంగా పూర్తి సంతకాల సేకరణను సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం రమేష్, అంగన్వాడి జిల్లా కార్యదర్శి లీడర్ అన్నపూర్ణ, ప్రజానీకం అంగన్వాడీలు సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి పాల్గొన్నారు. అంగన్వాడీల దీక్షా శిబిరానికి సుమోలో కొంతమంది వచ్చి ఒక అతన్ని దింపి అంగన్వాడీలను నానా దుర్భాషలు ఆడి అవమానించే విధంగా మాట్లాడాడు, అతనిని అంగన్వాడీలు అడగగా ఎవరు తీసుకొచ్చారు. ఏంటి అంటే అతను సమాధానం చెప్పండి పక్షంలో ర్యాలీగా వెళ్లి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయడమైనది. అంగన్వాడీలకు రక్షణ కల్పించాలని పోలీసులకు వినతిని అందజేశారు.

## రోడ్డుకి గుంతలు పూడ్చిన టిడిపి, జనసేన శ్రేణులు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తూర్పు గంగవరం గ్రామం నుంచి తాళ్లూరు వెళ్ళే రోడ్డుకి గుంతలు పడి వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత రెండు మూడు రోజులు క్రితం క్రింద యాక్సిడెంట్స్ జరిగి యువకుడు చనిపోవడం జరిగినది. వాహన దారులు ఇబ్బందు లు గమనించిన స్థానిక టిడిపి సీనియర్ నాయకులు ఒంగోలు పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు వల్లప నేని సుబ్బయ్య ఆధ్యర్యంలో సుమారు 100 ట్రిప్పులు మట్టి తోలించి డోజర్‌తో సరిచేశారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మీరా మొహిద్దిన్, గ్రామ పార్టీ అద్యక్షుడు కే.రామలక్ష్మయ్య, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కుటాల ప్రసాద్, కన్నెగంటి వేంకటేశ్వర్లు, మారిశెట్టి గోపి, జాస్తి గిరి, గువల శ్రీను, రాజు, రామి రెడ్డీ తదితరులు పాల్గొన్నారు.

